


# మనం

చిత్తూరు | తిరుపతి

మంగళవారం 3 ఫిబ్రవరి 2026

6 పేజీలు






## ఫిబ్రవరి 26 నుండి మార్చి 2వ తేదీ వరకు తిరుమల శ్రీవారి సాలకట్ల తెప్పోత్సవాలు

తిరుమల,ఫిబ్రవరి 2,మనం న్యూస్:తిరుమలలో శ్రీవారి సాలకట్ల తెప్పోత్సవాలు ఫిబ్రవరి 26 నుండి మార్చి 02వ తేదీ వరకు జరుగనున్నాయి. రాత్రి 7 నుండి 8 గంటల వరకు పుష్కరిణిలో స్వామి, అమ్మవారు భక్తులకు దర్శనమిస్తారు.తెప్పోత్సవాల్లో తొలిరోజు ఫిబ్రవరి 26న శ్రీ సీత లక్ష్మణ ఆంజనేయ సమేతంగా శ్రీరామచంద్రమూర్తి తెప్పలపై పుష్కరిణిలో మూడు చుట్లు తిరిగి భక్తులకు కనువిందు చేస్తారు. రెండవ రోజు ఫిబ్రవరి 27న రుక్మిణీ సమేతంగా శ్రీకృష్ణస్వామి తెప్పలపై మూడుసార్లు విహరిస్తారు.మూడవరోజు ఫిబ్రవరి 28న శ్రీభూ సమేతంగా మలయప్పస్వామివారు మూడుసార్లు పుష్కరిణిలో చుట్టి భక్తులను అనుగ్రహిస్తారు. ఇదేవిధంగా శ్రీమలయప్ప స్వామివారు నాలుగో రోజు మార్చి 01న ఐదుసార్లు, చివరి రోజు మార్చి 02వ తేదీ ఏడుసార్లు తెప్పపై పుష్కరిణిలో విహరించి భక్తులను కటాక్షిస్తారు.

ఆర్జిత సేవలు రద్దు :తెప్పోత్సవాల కారణంగా ఫిబ్రవరి 26, 27 తేదీల్లో సహస్రదీపాలంకార సేవ, ఫిబ్రవరి 28న, మార్చి 01, 02వ తేదీల్లో ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలను టీటీడీ రద్దు చేసింది

### జాబ్ మేలాను

# నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోండి

- జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్



తిరుపతి ఫిబ్రవరి 2 మనం న్యూస్:తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి లోని విక్రమ్ డిగ్రీ కళాశాల,నందుఈనెల 4 జరిగే జాబ్ మేళా ను సద్వినియోగం చేసుకోవాలని అని కలెక్టర్ వెంకటేశ్వర్ కోరారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఎంప్లాయ్మెంట్ ఎక్స్చేంజ్ , సిడాప్ సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల4 తేదీ ఉదయం 8 గంటల నుంచి శ్రీకాళహస్తిలోని విక్రమ్ డిగ్రీ కళాశాల నందు జరగబోయే జాబ్ మేళా పోస్టర్స్ ను కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్,చేతుల మీదుగా ఆవిష్కరించారు.ఇందులో భాగంగా కలెక్టర్, మాట్లాడుతూ తిరుపతి జిల్లాలోని చదువుకుని ఖాళీగా ఉన్నటువంటి నిరుద్యోగ యువతి యువకుల కోసం,శ్రీ సిటీ, మేనకూరు సెజ్ , ఈఎంసి క్లస్టర్, తిరుపతి, మరియు చెన్నైలోని 12 బహుళ జాతీయ కంపెనీలలో 700 పైగా ఉద్యోగాల కొరకు ఇంటర్వ్యూలు నిర్వహించబడును.కావున ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగపర్చుకోవాలన్నారు. ఇందులో భాగంగా జిల్లాలోని ఐదవ తరగతి పైన పదవ తరగతి, ఇంటర్మీడియట్,ఐటిఐ,డిప్లమా, ఏదైనా డిగ్రీలో ,పీజీలో, ఉత్తీర్ణత అయిన యువతి,యువకులు ఈ జాబ్ మేళా ను సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఇంటర్వ్యూలకు హాజరయ్యే యువతీ యువకులు క్రింద తెలుపబడిన రిజిస్ట్రేషన్ లింక్ లో తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవలెను మరిన్ని వివరాలకు క్రింద తెలుపబడిన మొబైల్ నెంబర్లను సంప్రదించగలరు. రిజిస్ట్రేషన్ లింకు: https:// naipuny am.ap.go v.in/రిజిస్ట్రేషన్ కోసం చివరి తేదీ 03వరకు, స్పాట్ రిజిస్ట్రేషన్ కూడా కలదు.ఇతర వివరములు కొరకు సంప్రదించండి: 8919889609, 7989509540, 9988853 335.(కాల్ సెంటర్). ఈ కార్యక్రమంలో జెసి,గోవింద రావు, డిఆర్ఓ,నరసింహులు, భరత్ రెడ్డి జోనల్ మేనేజర్, ఏపీఐఐసీ, చంద్రశేఖర్, జిఎం, డిఐసి,.శోభన్ బాబు ,పిడి, డిఆర్డిఏ,దేవేంద్ర రెడ్డి, ఎస్ డి సి, రోజ్ మాండ్, ఎస్ డి సి ఆర్.లోకనాథం ,జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి, ఏ.గణేష్ ,జిల్లా ప్లేస్మెంట్ ఆఫీసర్,ఏపీ ఎస్ ఎస్ డి సి తదితరులు పాల్గొన్నారు గమనిక: జాబ్ మేళాకు( ఇంటర్వ్యూలకు) హాజరయ్యా యువతి యువ కులు పైన ఇచ్చిన రిజిస్ట్రేషన్ లింకులో బిల్డ్ యువర్ రెస్యూ మ్(Build Your Resume) పైన క్లిక్ చేసి ఆధార్ ఓటిపి తో ( Registration) రిజిస్ట్రేషన్ చేసుకొని మరి యు సిటిజెన్ లాగిన్ ద్వారా మీ ప్రొఫైల్ లాగిన్ అయ్యి ప్రస్తుతం జరిగే జాబ్ మేళా పైన క్లిక్ చేసి అన్ని కంపెనీలకు అప్లై చేసుకుని అడ్మిట్ కార్డుతో ఇంటర్వ్యూలకు హాజరవ్వ వలెను.



## టీటీడీకి రూ.10.51 లక్షలు విరాళం

తిరుమల, ఫిబ్రవరి 2,మనం న్యూస్:హైదరాబాద్ కు చెందిన సాయి సిద్ధార్థ్ ఎంటర్ప్రైజర్స్ సంస్థ సోమవారం టీటీడీ శ్రీ వేంకటేశ్వర అన్న ప్రసాదం ట్రస్టుకు రూ.10.51 లక్షలు విరాళంగా అందించింది.ఈ మేరకు ఆ సంస్థ ప్రతినిధులు తిరుమలలోని టీటీడీ చైర్మన్ క్యాంపు కార్యాలయంలో చైర్మన్ బీ.ఆర్.నాయుడుకు విరాళం డీడీ ని అందజేశారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 644 అర్జీలు

- ప్రజా సమస్యల పరిష్కార వేదిక ( పి జి ఆర్ ఎస్ ) కు వచ్చిన అర్జీదారుల సమస్యలపై సకాలంలో పరిష్కారం చూపాలి:జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్



తిరుపతి, ఫిబ్రవరి 2మనం న్యూస్: ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్) కార్యక్రమంలో వచ్చిన అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం జిల్లా కలెక్టరేట్ నందు ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్) లో జిల్లా కలెక్టర్ అర్జీదారులకు గౌరవప్రదంగా కుర్చీ ఏర్పాటుతో, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులకు త్రాగునీటి సౌకర్యం, మెడికల్ క్యాంప్, గ్రామాల నుండి వచ్చు అర్జీ దారులకు టి సరఫరా తదితర సౌకర్యాలను కల్పించి వారి సమస్యలను సావధానంగా వింటూ అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా పీ జి ఆర్ ఎస్ లో వచ్చిన అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలని అర్జీదారుల సమస్యలపై నిర్లక్ష్యం వహించరాదని తెలిపారు. పెండింగ్ బియాండ్ ఎస్ఎల్ఏ ఓపెనింగ్ లేకుండా అర్జిదారుడు సంతృప్తి చెందేలా అర్జీలకు పరిష్కారం చూపాలన్నారు. పీ జి ఆర్ ఎస్ లో వచ్చు అర్జీలపై నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. జాయింట్ కలెక్టర్ ఆర్.గోవింద రావు, జిల్లా రెవెన్యూ అధికారి నరసింహులు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు దేవేందర్ రెడ్డి, రోజ్ మాండ్ లతో కలసి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి వినతులను స్వీకరించి, ఆన్లైన్ నమోదుతో సిబ్బంది రసీదులు అందించారు. శాఖల వారీగా అర్జీల వివరాలు రెవెన్యూ-419, పంచాయతీరాజ్-47, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్-15, గ్రామీణ పేదరిక నిర్మూలన సొసైటీ -49, హోమ్ -34, సర్వే శాఖ-12, హౌసింగ్- 2, విద్యుత్ శాఖ-4, పాఠశాల విద్యాశాఖ-2, సాంఘీక సంక్షేమ శాఖ - 1, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ - 4, ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ -2, వాటర్ రిసోర్సెస్ -4, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ -4, రూరల్ వాటర్ సప్లై -2, ఫ్యామిలీ వెల్ఫేర్ -9, రూరల్ డెవలప్మెంట్ -2, జి ఎస్ డబ్ల్యూ ఎస్ -2, స్కిల్ డెవలప్మెంట్ -2, డిసేబుల్ వెల్ఫేర్ -2, టిటిడి -2, ఫారెస్ట్ -3, ఏడి హ్యాండ్లూమ్స్ -1, డిసిఓ -1, హార్టికల్చర్ - 1, రోడ్స్ అండ్ బిల్డింగ్స్ -2, ఫిషరీస్ -1, మైన్స్ అండ్ జియాలజీ -1, మెప్మా -3, సివిల్ సప్లైస్ -6, టిడ్కో - 1, తుడా -4, మొత్తం 644 అర్జీలు రావడం జరిగిందని, సంబంధిత అధికారులు అందరు సదరు అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి వేగవంతంగా పరిష్కరించాలని స్పందనకు హాజరయిన వివిధ శాఖలకు సంబందించిన జిల్లా అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.



## శ్రీ వ్యాసరాయ మఠం పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విద్యాశ్రీషతీర్థ స్వామీజీకి టీటీడీ పెద్ద మర్యాద

తిరుమల, ఫిబ్రవరి 02,మనం న్యూస్:కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారిని శ్రీ వ్యాసరాయ మఠం పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విద్యాశ్రీషతీర్థ స్వామీజీ సోమవారం ఉదయం స్వామివారి నైవేద్య విరామ సమయం అనంతరం స్వామివారిని దర్శించుకొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.స్వామిజీ ముందుగా తిరుమల లోని పాత అన్నదాన భవనం వద్ద గల రావిచెట్టు వద్దకు చేరుకున్నారు. వీరికి టీటీడీ అర్చకస్వాములు, అదనపు ఈవో సి.హెచ్ వెంకయ్య చౌదరి, ఆలయ పెద్ద మర్యాదలతో ఇస్తికఫాల్ స్వాగతం పలికి శ్రీ బేడీ ఆంజనేయస్వామివారి దర్శనం చేయించారు. అక్కడ స్వామీజీకి ఆలయ అర్చకులు శఠారి సమర్పించి మేళతాళాల మధ్య శ్రీవారి ఆలయం మహాద్వారం గుండా ఆలయం లోనికి తీసుకొని వెళ్లి స్వామివారి దర్శనం ఏర్పాట్లు చేశారు. ఆలయం లోనికి ప్రవేశించిన శ్రీ వ్యాసరాయ మఠం పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విద్యాశ్రీషతీర్థ స్వామీజీ ముందుగా ఆలయంలోని ధ్వజస్తంభానికి నమస్కరించుకొని స్వామివారిని దర్శించుకొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనం అనంతరం ఆలయంలోని రంగనాయకుల మండపంలో టీటీడీ అధికారులు స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.శ్రీ వ్యాసరాయ మఠం 41వ పీఠాధిపతిగా శ్రీశ్రీశ్రీ విద్యాశ్రీషతీర్థ స్వామీజీ కొనసాగుతున్నారు.శ్రీ వ్యాసరాజ మఠం (సోసలే) ద్వైత వేదాంతంలో ప్రసిద్ధమైన మునిత్రయ మఠాలలో ఒకటి, ఇది శ్రీ మధ్వాచార్యుల నుండి ఉద్భవించినది. దీనికి కర్ణాటకలో ముఖ్య స్థానం ఉన్నప్పటికీ, తమిళనాడులోని చెన్నై (ట్రిప్లికేన్) లో కూడా శాఖలు ఉన్నాయి.ఈ కార్యక్రమంలో తిరుపతి దేవస్థానం ముఖ్య నిఘా మరియు భద్రతా అధికారి కె.వి మురళి కృష్ణ, విజిలెన్స్ అధికారి సురేంద్ర, పోటు పేష్కార్ మునిరత్నం, పారుపత్యేదార్ బాల సుబ్రమణ్యం, శ్రీవారి ఆభరణాల ( బొక్కసం ) ఇన్ ఛార్జ్ గురురాజ స్వామి తదితరులు పాల్గొన్నారు.

### సీ.ఎం. చంద్రబాబు, మంత్రి లోకేష్ లపై

# జోగి రమేష్ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తాం

- చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, తిరుపతి రూరల్ టిడిపి అధ్యక్షుడు ఈశ్వర్ రెడ్డి.



తిరుపతి, ఫిబ్రవరి 02 (మనం న్యూస్) తిరుపతి ప్రెస్ క్లబ్ లో చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ లపై జోగి రమేష్ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నాము. తుమ్మలగుంటలో ప్రెస్ మీట్ పెట్టి లోకేష్ పై నోటికొచ్చినట్లు మాట్లాడాడు. ఒళ్ళు దగ్గర పెట్టుకో జోగి రమేష్ ను హెచ్చరించిన ఎమ్మెల్యే నాని. తెలుగుదేశం పార్టీ క్రమశిక్షణతో కూడిన పార్టీ.. చంద్రబాబు, లోకేష్ మాకు క్రమశిక్షణ నేర్పించారు. ప్రెస్ మీట్ తరువాత జోగి రమేష్ ను చంద్రగిరి దాటనివ్వకుండా అడ్డుకుని ఉంటాం, వైసిపి నేతల లాగా మేము రౌడీలం కాదు, కుల,మతాల మధ్య చిచ్చుపెట్టే విధంగా జోగి రమేష్, చెవిరెడ్డి వ్యాఖ్యలు చేస్తున్నారు. చెవిరెడ్డి జైలు నుంచి బయటకు రాకూడదని వైసిపి నేతలే ప్రార్థనలు చేశారు. కూటమి నేతలు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి గురించి ఎక్కడా ఆలోచించడం లేదు. నాపై హత్యాయత్నానికి ప్రయత్నించిన వారిని కూడా నేను వదిలేశా అని ఎమ్మెల్యే పులివర్తి నాని గారు తెలిపారు. చంద్రగిరి నియోజకవర్గ అభివృద్ధిపైనే నేను ప్రత్యేక దృష్టి పెట్టా అని ఎమ్మెల్యే పులివర్తి నాని తెలిపారు. 2029లో చంద్రగిరి ఎమ్మెల్యేగా నేనే గెలుస్తా. రాష్ట్రంలోను కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తుంది. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి వెళ్తుంది అని తెలిపిన ఎమ్మెల్యే పులివర్తి నాని. శాంతిభద్రతలకు విఘాతం కలిగించకూడదనే కూటమి ప్రభుత్వం సంయమనం పాటిస్తున్నము అని ఎమ్మెల్యే పులివర్తి నాని తెలిపారు. చంద్రగిరి నియోజకవర్గంలో వైసిపి నేతలు అల్లర్లు సృష్టించాలని చూస్తున్నారు. టిడిపి, జనసేన, బీజేపీ ప్రజలందరు అప్రమత్తంగా ఉండాలిని నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చిన ఎమ్మెల్యే పులివర్తి నాని. కల్తీ నెయ్యిపై మరింత లోతుగా విచారణ జరగాల్సిన అవసరం ఉంది. ఎమ్మెల్యే పులివర్తి నాని. కల్తీ నెయ్యి వ్యవహారంలో చెవిరెడ్డి భాస్కరరెడ్డి ప్రమేయం కూడా ఉందన్న అనుమానం ఉంది. అప్పటి టిటిడి పాలకమండలి సభ్యులందరినీ విచారించాలి అని ఎమ్మెల్యే పులివర్తి నాని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరు మండలాల పార్టీ అధ్యక్షులు, కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### శ్రీనివాస మంగాపురం బ్రహ్మోత్సవాల

# ప్రోగ్రాం బుక్ లెట్లను ఆవిష్కరించిన టీటీడీ చైర్మన్

తిరుమల, ఫిబ్రవరి 2,మనం న్యూస్:శ్రీనివాస మంగాపురం శ్రీ కళ్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయంలో ఫిబ్రవరి 8 నుండి 16వ తేది వరకు జరగనున్న వార్షిక బ్రహ్మోత్సవాలకు సంబంధించి ప్రోగ్రాం బుక్ లెట్ లను తిరుమలలోని టీటీడీ చైర్మన్ క్యాంపు కార్యాలయంలో చైర్మన్ బీ.ఆర్.నాయుడు అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరితో కలిసి ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో టీటీడీ స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ ఈవో వర లక్ష్మీ పాల్గొన్నారు.






# కార్మికుల భద్రత, ఆరోగ్య రక్షణపై లోక్‌సభలో ఎంపీ గురుమూర్తి




తిరుపతి, ఫిబ్రవరి 2,మనం న్యూస్:పారిశ్రామిక రంగాలో పనిచేస్తున్న కార్మికుల భద్రత, ఆరోగ్య రక్షణపై తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి సోమవారం లోక్ సభలో ప్రశ్నించారు. వృత్తిపరమైన భద్రత, హెల్త్ అండ్ వర్కింగ్ కండిషన్స్ కోడ్–2020 అమలులో కార్మికుల భద్రత కోసం తీసుకుంటున్న చర్యలపై, ముఖ్యంగా నిర్మాణ రంగం, గనులు, కాంట్రాక్ట్ కార్మికులు వంటి ప్రమాదకర రంగాల్లో భద్రతా ఏర్పాట్లపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

ఈ ప్రశ్నకు కేంద్ర కార్మిక, ఉపాధి శాఖ సహాయ మంత్రి శోభా కరంద్లాజే సమాధానం ఇస్తూ, 13 కేంద్ర కార్మిక చట్టాలను కలిపి ఈ కొత్త కోడ్ తీసుకొచ్చామని తెలిపారు. దీని వల్ల చట్టాలు సులభంగా మారి, అన్ని రంగాలకు ఒకే విధమైన భద్రతా నిబంధనలు అమలులోకి వస్తాయని చెప్పారు. 10 మంది లేదా అంతకంటే ఎక్కువ కార్మికులు పనిచేసే సంస్థలకు ఈ కోడ్ వర్తిస్తుందని స్పష్టం చేశారు. కార్మిక వ్యవహారాలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉమ్మడి బాధ్యత కావడంతో, కోడ్ అమలులో రెండింటికీ స్పష్టమైన బాధ్యతలు కేటాయించామని తెలిపారు. ఈ కోడ్ అమలుకు సంబంధించిన ముసాయిదా నిబంధనలను 2025 డిసెంబర్ 30న విడుదల చేసి, సంబంధిత వర్గాల అభిప్రాయాలు కోరినట్లు చెప్పారు. కోడ్ అమలుపై రాష్ట్ర ప్రభుత్వాలతో సమావేశాలు నిర్వహిస్తున్నామని, వి.వి గిరి నేషనల్ లేబర్ ఇన్ స్టిట్యూట్ ద్వారా రాష్ట్ర అధికారులకు శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. ఆన్ లైన్ శిక్షణ కూడా అందుబాటులో ఉందని చెప్పారు. ఉద్యోగ ప్రదేశాల్లో భద్రతా నిబంధనలు పాటించడం, భద్రతా ఆడిట్లు నిర్వహించడం, ప్రమాదాలు జరిగితే వెంటనే అధికారులకు సమాచారం ఇవ్వడం యజమానుల బాధ్యతగా ఈ కోడ్ లో స్పష్టంగా పేర్కొన్నామని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘిస్తే జరిమానాలు, శిక్షలు విధించే అవకాశం కూడా ఉందని కేంద్రం స్పష్టం చేసింది. కార్మికుల ప్రాణాలు, ఆరోగ్యం కాపాడటమే లక్ష్యంగా ఈ కోడ్ ను మరింత సమర్థవంతంగా అమలు చేయాల్సిన అవసరం ఉందని ఎంపీ గురుమూర్తి పేర్కొన్నారు.

# నగిరి నియోజకవర్గంలో ఉన్న ప్రతి పేదవాడికి ఇంటి స్థలం ఇవ్వాలి

- పట్టణాల్లో రెండు సెంట్లు గ్రామాల్లో మూడు సెంట్లు ఇంటి స్థలాలు కేటాయించాలి
- నగిరి సిపిఐ పార్టీ నియోజకవర్గ కార్యదర్శి కోదండయ్య డిమాండ్



ఈరోజు నగిరి మున్సిపాలిటీలోని తొమ్మిదవ వార్డులో గ్రామసభ సమావేశం నిర్వహించడం జరిగింది. వార్డు కమిటీ అధ్యక్షులు మహేంద్ర, నాగూర్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా సిపిఐ పార్టీ నగరి నియోజకవర్గ కార్యదర్శి కోదండయ్య పాల్గొని మాట్లాడుతూ నగిరి పట్టణ పరిధిలో మరియు నియోజకవర్గంలో ఉన్న పేదలకు అర్హులు అయిన ప్రతిఒక్కరికి ఇంటి స్థలాలు కేటాయించాలి. పట్టణాల్లో రెండు సెంట్లు గ్రామాల్లో మూడు సెంట్లు ఇస్తామని చెప్పిన కూటమి ప్రభుత్వం ప్రతి ఒక్కరికి ఇంటి స్థలాలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. , నగరి సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో గతంలో పట్టణంలో ఉన్న పేదలకు గుర్తించి వ్యక్తిగత అర్జీలను ఇంటి స్థలాల కోసం ఇచ్చి అధికారులు దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. అయినా ఇంతవరకు ఎవరికీ ఇంటి స్థలాలు కేటాయించలేదు. కావున ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు స్పందించి లబ్ధిదారులను గుర్తించాల్సిందిగా సిపిఐ పార్టీ డిమాండ్ చేస్తున్నది. విజయపురం మండలంలోని పాతర్కాడు పేదలకు ఇంటి స్థలాలు చూపించాలని గతంలో కె.వి.పురంలో దళితులకు ఇచ్చిన 78 ఇంటి పట్టాలను స్థలం ఉన్నా కూడా అధికారులు వారికి భూములు చూపించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు ఇప్పటికైనా అధికారులు భూమి చూపించకపోతే సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఆక్రమించుకుంటామని అధికారులకు గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం ప్రకటించిన విధంగా పట్టణాల్లో రెండు సెంట్లు గ్రామాల్లో మూడు సెంట్లు భూమి ఇవ్వాలని డిమాండ్ చేశారు . ప్రభుత్వం స్పందించకపోతే ఇంటి స్థలాల పైన భవిష్యత్తు కార్యక్రమానికి శ్రీకారం చుడతామని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి పట్టణాల్లో రెండు సెంట్లు గ్రామాల్లో మూడు సెంట్లు ఇంటి స్థలలు ఇచ్చే విధంగా ప్రభుత్వం చేపట్టాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ నియోజకవర్గ కార్యదర్శి కోదండయ్య సిపిఐ పార్టీ 9వ వార్డు గ్రామ కమిటీ నాయకులు మహేంద్ర నాగూర్ సురేషు ముత్తు రాజవేలు దిల్లిబాబు సుబ్రమణ్యం జేమ్స్ మేరీ నందిని దేవానమ్మ బుజ్జమ్మ బేబీ ఆశ కల్పన యేసయ్య కార్యకర్తలు పాల్గొన్నారు

# 'బహుజనుల రాజ్యాంగ హక్కుల సదస్సు'

- ఫిబ్రవరి 7 న, చలో కుప్పం సభ ను జయప్రదం చేయండి.



కుప్పం ఫిబ్రవరి 2 మనం న్యూస్: బహుజనసేన – ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో ఎస్సీ, ఎస్టీ, బి.సి, ముస్లిం మరియు క్రైస్తవ మైనారిటీల రక్షణ మరియు రాజ్యాంగ హక్కుల సాధన కోసం బహుజనుల రాజ్యాంగ హక్కుల సదస్సును ఫిబ్రవరి 7వ తేదీన కుప్పంలో నిర్వహించనున్నట్లు బహుజనసేన రాష్ట్ర అధ్యక్షులు శ్రీచందు గారి ఆదేశాల మేరకు సోమవారం కుప్పం నియోజకవర్గంలోని కుప్పం పట్టణంలో గల డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి విగ్రహం ముందు చలో కుప్పం రాజ్యాంగ హక్కుల సదస్సు పోస్టర్స్ ను ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా బహుజన సేన చిత్తూరు జిల్లా అధ్యక్షులు, జిల్లా ప్రధాన కార్యదర్శి సతీష్, మరియు శివ కుమారులు మాట్లాడుతూ ఈ సదస్సులో ప్రధానంగా బహుజనుల హక్కుల పరిరక్షణకై ప్రభుత్వం ముందు పలు కీలక డిమాండ్లను ఉంచడం జరుగుతుందని పేర్కొన్నారు. సదస్సులోని ప్రధాన డిమాండ్లుఎస్సీ, ఎస్టీలకు ప్రత్యేక డీఎస్పీలను ఏర్పాటు చేయాలి. అట్రాసిటీ కేసుల్లో 41 నోటీసులను వెంటనే రద్దు చేయాలిబి.సి.లకు ప్రత్యేక రక్షణ చట్టం ఏర్పాటు చేసి, అసెంబ్లీలో తీర్మానం చేయాలి.ముస్లిం మరియు క్రైస్తవులపై జరుగుతున్న దాడుల పట్ల కఠినమైన ప్రత్యేక రక్షణ చట్టాన్ని తీసుకురావాలి.ఈ కార్యక్రమం ఫిబ్రవరి 07,(శనివారం) ఉదయం 11:00 గంటలకు కుప్పం అంబిక కళ్యాణ మండపం, ప్యాలెస్ రోడ్, పెద్ద ఎత్తున నిర్వహించబోతున్నాం.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోవిందప్ప, చిత్తూరు జిల్లా అధ్యక్షులు సతీష్, జిల్లా ఉప అధ్యక్షులు కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి శివకుమార్, కుప్పం నియోజకవర్గం క్రిస్టియన్ విభాగ అధ్యక్షులు యోనా పాస్టర్, కుప్పం నియోజకవర్గం క్రిస్టియన్ వివాద ఉపాధ్యక్షులు అరుణాచలం, కుప్పం మండల అధికార ప్రతినిధి సందీప్,బహుజన నాయకులు సత్యరాజ్, అడవి బూదుగురు శివ, హరి,కుప్పం ముస్లిం సోదరులు రోషన్, హయాజ్ తదితరులు పాల్గొన్నారు.

### కుప్పం ఇంజనీరింగ్ కాలేజీలో

# కోలాహలంగా సాంప్రదాయ దినోత్సవం (ఎత్నిక్ డే)



కుప్పం ఫిబ్రవరి 2 మనం న్యూస్:భారతీయ సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనాన్ని నేటి యువతకు తెలియజేయాలనే ఉన్నత లక్ష్యంతో కుప్పం ఇంజనీరింగ్ కళాశాలలో సాంప్రదాయ దినోత్సవం (ఎత్నిక్ డే) ను అత్యంత ఘనంగా, ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు. ఈకార్యక్రమం కళాశాల ప్రాంగణాన్ని సంప్రదాయ వైభవంతో కళకళలాడేలా చేసింది. ఈ వేడుకకు బి సి ఎన్ విద్యాసంస్థల అధినేత డా. బి.సి.నాగరాజ్ ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆయన తన ప్రసంగంలో మాట్లాడుతూ, సాంప్రదాయదినోత్సవం అనేది కేవలం ఒక వేడుక మాత్రమే కాకుండా, మన సంస్కృతి మరియు సంప్రదాయాల వైవిధ్యాన్ని గుర్తుచేసే ప్రత్యేకసందర్భం అని తెలిపారు. ఈ తరహా కార్యక్రమాలు యువతలో తమ స్వంత సంస్కృతి, చరిత్ర పట్ల ప్రేమ, గౌరవాన్నిపెంపొందించడంతో పాటు, భారతదేశంలో ఉన్న భిన్నత్వంలో ఏకత్వం అనే భావనను చాటిచెప్పుతాయని పేర్కొన్నారు. దేశంలోనివిభిన్న జాతులు, జీవనశైలులు, ఆచారాలు ఒకే వేదికపై ప్రతిబింబించడానికి ఎత్నిక్ డే అనువైన అవకాశమని ఆయనఅభిప్రాయపడ్డారు.కళాశాల వైస్ చైర్మన్ డా. ఎన్. సునీల్ రాజ్ మాట్లాడుతూ, ఎత్నిక్ విద్యార్థులకు వివిధ ప్రాంతాల చారిత్రక వారసత్వం,నాగరికత, కళలు మరియు సంస్కృతిపై అవగాహన కల్పించడంలో కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. అనాదిగాఆచరించబడుతూకాలక్రమంలో మరచిపోయిన అనేక సంప్రదాయాలను సోమవారం స్నేహితులతో కలిసి పంచుకునే అవకాశాన్ని ఈ వేడుక కల్పిస్తుందనితెలిపారు. అలాగే విద్యార్థులు తమ సాంస్కృతిక మూలాలతో తిరిగి అనుసంధానమయ్యే వేదికగా ఈ కార్యక్రమం నిలుస్తుందన్నారు.సాధారణంగా రోజూ ఆధునిక దుస్తుల్లో కళాశాలకు వచ్చే విద్యార్థులు, ఈ ప్రత్యేక రోజున సాంప్రదాయ వస్త్రధారణలోమెరిశారు. విద్యార్థులు లుంగీలు, పంచెలతో సంప్రదాయ వైభవాన్ని చాటగా, విద్యార్థినులు చీరకట్టులో సౌందర్యాన్ని ప్రదర్శించారు.విభిన్న సంస్కృతులను ప్రతిబింబించే వారి వస్త్రధారణ కళాశాల ప్రాంగణానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా మెహందీ,వంటల పోటీలు, రంగవల్లి పోటీలు నిర్వహించగా, విద్యార్థులు అత్యంత ఉత్సాహంతో పాల్గొన్నారు. అనంతరం జరిగిన క్యాట్వాక్,సాంప్రదాయ నృత్యాలు, ఫోటో సెషన్లు, సెల్ఫీలు కళాశాల ప్రాంగణమంతా పండుగ వాతావరణాన్ని సృష్టించాయి. నవ్వులు, సంబరాలు,సాంస్కృతిక వైభవంతో కళాశాల మొత్తం కోలాహలంగా మారింది. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ ఎన్. సాగర్ రాజ్ ప్రిన్సిపాల్ డా.ఎస్.సుధాకర్ బాబు, వైస్ ప్రిన్సిపాల్ డా.ఎస్. భాస్కరన్, విభాగాధిపతులు, అధ్యాపకులు మరియు విద్యార్థులు అందరూసంప్రదాయ దుస్తుల్లో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. సాంప్రదాయ విలువలను యువతకు చేరువ చేసే ఈ ఎత్నిక్ డే వేడుక, అందరి మనసుల్లో మధుర జ్ఞాపకంగా నిలిచింది.

# పిర్యాదుల పరిష్కార వేదికకు 36వినతులు

- కమిషనర్ ఎన్. మౌర్య.



నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 36 వినతులు వచ్చాయని కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. సోమవారం తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 26మంది కార్యాలయంకు నేరుగా వచ్చి వినతులు సమర్పించగా, 10 మంది ఫోన్ ద్వారా తమ సమస్యలు తెలిపారు. కాగా తమ వార్డుల్లో సమస్యలు పరిష్కరించాలని డిప్యూటీ మేయర్ ముద్ర నారాయణ, ఆర్.సి.మునికృష్ణ కమిషనర్ ను కోరారు. రాయల్ నగర్ 7వ క్రాస్ వద్ద ట్రాన్స్పోర్ట్ ఆఫీస్ ఉండడం వలన ట్రాఫిక్ ఇబ్బందిగా ఉందని, చంద్రశేఖర్ కాలనిలో డ్రైనేజి కాలువలు ఏర్పాటు చేయాలని, ఎస్. కె. డి. నగర్ నందు డ్రైనేజి కాలువలను ఎలుకలు లోడేయడం వలన మురుగునీరు రోడ్లపైకి వస్తున్నాయి అరికట్టాలని, లక్ష్మీపురం కూడలి మూసివేయడం వలన ఇబ్బందిగా ఉండి పరిష్కరించాలని, కొరమీనుగుంట లో ఏర్పాటు చేయనున్నారు సెల్ టవర్ నిలుపుదల చేయాలని, టి. నగర్ లో కాలువలు శుభ్రం చేసి, దోమలు రాకుండా చర్యలు చేపట్టాలని, ఎస్. కె. డి. నగర్ లోని మునిసిపల్ స్కూల్ వద్ద శిథిలావస్థ లో ఉన్న చెట్టును తొలగించాలని, గ్రీనపార్క్ అపార్ట్మెంట్ వెనుక పాడయిపోయిన కాలువలు మరమ్మతులు చేయాలని, నెహ్రూ నగర్ లో అంబులెన్సు వచ్చేందుకు ఇబ్బందిగా ఉంది పరిష్కరించాలని, ఆర్డీవో కార్యాలయం ఎదురుగా ఆక్రమణకు గురైన రోడ్డును కాపాడాలని, ఎస్. ఎల్. Vi. నగర్లో తెలుగుగంగా నరు సరఫరా చేయాలని, సంజయ్ గాంధీ కాలని, సాయి విష్ణు లే ఔట్ లో అక్రమ నిర్మాణలను అరికట్టాలని కోరారు. ఆయా విభాగాల అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ శారదా దేవి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్,డిసిపి ఖాన్, రెవిన్యూ అధికారులు సేతుమాదవ్, రవి, ఉద్యానవన శాఖాధికారి హరికృష్ణ, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసులు, వెటర్నరీ ఆఫీసర్ గుణశేఖర్, డి.ఈ.లు, ఏసీపీ లు, శానిటరీ సూపర్ వైజర్లు, తదితరులు ఉన్నారు.



## అమ్మవారి సేవలో యూపీ స్పీకర్ సతీష్ మహానా, తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి

తిరుచానూరు, ఫిబ్రవరి 02 (మనం న్యూస్) తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారిని యూపీ స్పీకర్ సతీష్ మహానా, తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి సోమవారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయం వద్ద యూపీ స్పీకర్ కి డి.ఎస్.పి. ప్రసాద్, విజిఓ గిరిధర్, ఆలయ డిప్యూటీ ఈఓ హరీంద్రనాథ్, ఏఈఎస్వో రాధాకృష్ణ మూర్తి, సూపరింటెండెంట్ మునిచెంగల్రాయులు ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి, దర్శన ఏర్పాట్లు చేశారు. అమ్మవారి కుంకుమార్చన సేవలో పాల్గొన్న యూపీ స్పీకర్ కి ఆలయ అధికారులు అమ్మవారి తీర్థప్రసాదాలను అందజేశారు.

## యూపీ స్పీకర్ సతీష్ మహానా ఘన స్వాగతం

- తిరుచానూరు టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు కిషోర్ రెడ్డి



తిరుచానూరు, ఫిబ్రవరి 02 (మనం న్యూస్) తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారిని యూపీ స్పీకర్ సతీష్ మహానా, తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి సోమవారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. అమ్మవారి దర్శనానంతరం యూపీ స్పీకర్ సతీష్ మహానా ఘన స్వాగతం పలికిన తిరుచానూరు టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు కిషోర్ రెడ్డి, దామ సాయి రాయల్, సురేష్, డిస్కో శివ టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తిరుపతిలో మహిళా స్వయం ఉపాధి కార్యక్రమం

- కుట్టు శిక్షణ పొందిన మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ :




రుపతి పట్టణంలోని యూత్ హాస్టల్ ప్రాంగణంలో చేతన ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళా స్వయం ఉపాధి కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలో SIRDS సంస్థ ద్వారా కుట్టు శిక్షణ పొందిన మహిళలకు చేతన ఫౌండేషన్ చైర్మన్ వెనిగళ్ళ రవికుమార్ గారు మరియు శ్రీమతి రేణుక గారు కుట్టు మిషన్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వెనిగళ్ళ రవికుమార్ గారు మాట్లాడుతూ, ఈ కుట్టు మిషన్లను సద్వినియోగం చేసుకొని మహిళలు స్వయం ఉపాధి అవకాశాలను పెంచుకొని ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఇప్పటివరకు చేతన ఫౌండేషన్ ద్వారా ఎంతో మందికి ఉపాధి అవకాశాలు కల్పించామని తెలిపారు.అదేవిధంగా పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ వి. ఉమా గారు మాట్లాడుతూ, కుట్టు మిషన్లను సమర్థవంతంగా ఉపయోగించుకుంటూ ఇంటి నుంచే ఉపాధి అవకాశాలు సృష్టించుకోవచ్చని తెలిపారు. క్రమశిక్షణతో పని చేస్తూ, నైపుణ్యాన్ని మరింత మెరుగుపర్చుకుంటే ఆర్థిక స్వావలంబన సాధ్యమవుతుందని మహిళలను ప్రోత్సహించారు.ఈ కార్యక్రమంలో శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ తాత నర్సింగ్ రావు, డి.ఆర్.డి.ఏ పీడీ టి.ఎన్. శోభన్ బాబు, SIRDS సెక్రెటరీ హేమశేఖర్ పాల్గొని మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు.అలాగే చేతన ఫౌండేషన్ సభ్యులు సీతారామయ్య, సురేష్, కృష్ణారావు, నవీన్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## గ్రూప్ వన్ విజేత కృష్ణవేణిని ఘనంగా సత్కరించిన జనసేన నాయకులు...



ఎస్ఆర్ పురం ఫిబ్రవరి 2 మనం న్యూస్ : మండలం లోని జిఎంఆర్ పురం పంచాయతీ వడ్డీకండ్రిగ గ్రామానికి చెందిన దొరస్వామి రత్నమ్మ అనే దంపతులకు ఇద్దరు కుమారులు ఒక కుమార్తె.కృష్ణవేణి అంగవైకల్యం కలిగిన కృష్ణవేణి గ్రూప్ వన్ ఆఫీసర్గా ఎంపికయ్యారు. జనసేన నాయకులు సమాచారం తెలుసుకొని సోమవారం ఆమె స్వగృహానికి వెళ్లి దుశ్యాలువతో సన్మానించి ఘనంగా సత్కరించారు. జనసేన నాయకులు ఆమెకు అభినందనలు తెలిపారు..అనంతరం కృష్ణవేణి తల్లిదండ్రులు మాట్లాడుతూ..మేము వ్యవసాయ కూలి, ఇతర కూలి పనులు చేసుకుంటూ ఇద్దరు కుమారులను, కుమార్తెను ప్రభుత్వ పాఠశాలలో చదివించారు..కృష్ణవేణి 2010 సంవత్సరంలో ఆరవ తరగతి చదువుతున్నప్పుడు ఇంటివద్ద విద్యుత్ షాక్ గురై కాలు, చేతిని పోగొట్టుకున్నది. ఎడమ కాలు, ఎడమ చేయి లేకున్నా చదువుపై పట్టు వదలకుండా చదివి పదవ తరగతి స్కూల్ టాపర్ గా నిలిచింది. అలాగే ట్రిబుల్ ఐటీకి సెలెక్ట్ అయి ఇడుపులపాయలో ఇంజనీరింగ్ విద్యాభ్యాసం చేసిన తర్వాత గ్రూప్ వన్, గ్రూప్ టూకు కోచింగ్ తీసుకుంది. 2023 సంవత్సరంలో మొదటిసారి గ్రూప్ వన్ మెయిన్స్లో సెలెక్ట్ కాలేకపోయింది. కానీ ఎలాగైనా గ్రూప్ వన్లో ఉద్యోగం సాధించాలని మళ్లీ ప్రయత్నించింది. 2026 సంవత్సరంలో గ్రూప్ వన్లో విజయం సాధించి టాక్స్ అసిస్టెంట్ కమిషనర్గా ఎంపికైంది. దీనితోపాటు గ్రూప్ 2లో కూడా ప్రతిభచాటింది. సివిల్ సప్లై కమిషనర్గా ఉద్యోగం సాధించింది. తనకు విజయానికి కారణం తల్లిదండ్రులు, అన్నదమ్ములు అని, వారి కృషితోనే గ్రూప్స్ లో ప్రభుత్వ ఉద్యోగాలు సాధించానని కృష్ణవేణి తెలిపింది.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల అధ్యక్షుడు చిరంజీవి, పుల్లూర్ సర్పంచ్ భవ్య శ్రీ పవన్, మండల ఉపాధ్యక్షుడు చార్లెస్, జనసేన నాయకులు రాజేష్ సురేష్ హరి ఆమెకు అభినందనలు తెలిపారు.

## తిరుపతి గంగమాంబ అమ్మవారికి భూదాన కార్యక్రమంలో లావణ్య రాజేష్



కుప్పం ఫిబ్రవరి 2 మనం న్యూస్: కుప్పం శ్రీ ప్రసన్న తిరుపతి గంగమాంబ దేవస్థానం " భూదాన ము" న కు 15,000 రూపాయలతో 2 చదరపు అడుగులు "భూదానం" ఇచ్చినవారు లావణ్య రాజేష్ విజయలక్ష్మి రోడ్ కుప్పం వారు చెల్లించినారు. వారికి వారి కుటుంబ సభ్యులకు తల్లి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటూ తిరుపతి గంగమ్మ చైర్మన్ బి ఎం కె రవిచంద్రబాబు మరియు బోర్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు



## ఎస్ఆర్ పురం లో..ఈ సైకిల్ లను పంపిణీ చేసిన..మండల పార్టీ అధ్యక్షుడు గంధమనేని...

ఎస్ఆర్ పురం ఫిబ్రవరి 2 మనం న్యూస్..కాలుష్య రహితం కోసం ప్రభుత్వం వినూత్న రీతిలో చేపట్టిన ఈ సైకిల్ లను సద్వినియోగం చేసుకోవాలని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు గంధమనేని జయశంకర్ నాయుడు అన్నారు.ఎస్ ఆర్ పురం మండలంలో ఎమ్మెల్యే డాక్టర్ వి.ఎం థామస్ చొరవతో 23 పంచాయితీలు ఈ సైకిల్ లబ్ధిదారులు సోమవారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో వనజ అధ్యక్షతన ఈ సైకిల్ లో పంపిణీని నిర్వహించారు..ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు గంధమనేని...కూటమి ప్రభుత్వం వినూత్న రీతిలో పలు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలుపరుస్తుందన్నారు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో రాబోయే కాలం కాలుష్య రహితంగా ఉండాలని ఈ సైకిల్ లను పంపిణీ చేయడం జరిగింది అన్నారు. ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మండలంలోని 35 మందికి ప్రభుత్వ సబ్సిడీ పోను రూ 24 వేలతో సైకిలను పంపిణీ చేశారు.. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వనజ,తాసిల్దార్ లోకనాథ పిల్లై,ఏపిఎం రోజా,ఏవో మురళీమోహన్, సీనియర్ అసిస్టెంట్ బాలాజీ, మాజీ మండల అధ్యక్షుడు భాస్కర్ నాయుడు,బాలాజీ నాయుడు, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ తరుగు పూర్ణిమ బాబు, క్లస్టర్ ఇన్చార్జి బాబు నాయుడు,జలంధర్ నాయుడు,మాజీ సర్పంచ్ కుప్పయ్య జగదీష్, జనసేన మండల ఉపాధ్యక్షుడు చందు, గజేంద్ర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులను ఉత్తమ పౌరులుగా చేయడం లో స్కౌట్స్ అండ్ గైడ్స్ సేవలు అభినందనియం.



శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 02,మనం న్యూస్: విద్యార్థులను ఉత్తమ పౌరులుగా చేయడం లో స్కౌట్స్ అండ్ గైడ్స్ సేవలు అభినందనియమని ఏం ఈ ఓ లు భువనేశ్వరి, బాలయ్య లు అన్నారు. శ్రీకాళహస్తి ఆర్బీబిఎస్ ఉన్నత పాఠశాలలో సోమవారం నుంచి ఎనిమిదవ తేదీ వరకు స్కౌట్స్ అడ్వాన్స్ స్కౌట్స్ మాస్టర్ శిక్షణ ప్రారంబించారు. ప్రారంభ కార్యక్రమానికి ఎంఈఓలు భువనేశ్వరి, బాలయ్య ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేందుకు స్కౌట్స్ అండ్ గైడ్స్ ఎంతగానో దోహదం పడుతుందని అన్నారు. ప్రతి పాఠశాలలో స్కౌట్, గైడ్ యూనిట్లు విధిగా ఏర్పాటు చేయాలన్నారు. విద్యార్థులకు చదువుతో పాటు సేవభావం పెంపొందేల కృషి చేయాలన్నారు. కార్యక్రమంలోపాఠశాల హెచ్ ఎం తీగల వెంకటయ్య, జిల్లా కమిషనర్లు మునేందర్ రెడ్డి, టి. రమేష్ బాబు, జిల్లా సెక్రటరీ ఇంచార్జ్ విజయ్ కుమార్, జిల్లా శిక్షణాధికారి జి వెంకటేశ్వర్లు లీడర్ రాష్ట్ర పరిశీలకులు డిఎల్ నారాయణ, యూత్ చైర్మన్ షేక్ అజారుద్దీన్, డిఓసి వెంకటేశ్వర్లు, సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంజీఎం స్కూల్ ఆధ్వర్యంలో ఆండ్రాయిడ్ రోబోటిక్స్ క్విజ్ పోటీలు.



శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 2,మనం న్యూస్. ఎంజీఎం స్కూల్ లో ఆండ్రాయిడ్ రోబోటిక్స్ లో నేషనల్ లెవెల్ లో క్విజ్ పోటీలు నిర్వహించారు. కాంపిటీషన్ ఫలితాల్లో ప్రైమరీ క్యాటగిరీలో 4 క్లాస్ టీమ్ 5 మంది విన్నర్స్ 5 క్లాస్ టీమ్ 5 మంది రన్నర్స్, అదేవిధంగా మిడ్ క్యాటగిరిలో 6 క్లాస్ టీమ్ 5 మంది విన్నర్స్ 7 క్లాస్ 5 మంది రన్నర్స్,హయ్యర్ కేటగిరీలో 9 క్లాస్ టీమ్ 5 మంది విన్నర్స్ 8 క్లాస్ టీమ్ 5 మంది రన్నర్స్ సెలెక్ట్ అయ్యారు. సెలెక్ట్ అయిన వీరు అందరూ చెన్నైలో జరగబోయే నేషనల్ లెవెల్స్ లో 300 స్కూల్ తో కలిపి వీరికి క్విజ్ కాంపిటీషన్ ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో ఎంజిఎం గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ గుడ్లూరు మయూర్, ఎంజీఎం స్కూల్ హెడ్మాస్టర్ మునిరత్నం నాయుడు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

## మొగిలేశ్వర స్వామి ఆలయంలో సర్ప దోష నివారణ పూజలు



బంగారుపాళ్యం ఫిబ్రవరి 2. మనం న్యూస్. శ్రీ మొగిలేశ్వర స్వామి ఆలయంలో సోమవారం ఉదయం 7:30 నుండి 9 గంటల వరకు ఆలయంలో సర్ప దోష నివారణ పూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి మునిరాజు. ఆలయ ధర్మకర్త ఎం. బి. విజయకుమార్ నాయన వారు సోమవారం తెలిపారు. ఆలయ సాంప్రదాయపకరం ఆలయ అర్చకులు గంగాధరం గురుకుల. రెడ్డప్ప గురుకుల. అష్టోత్తర గురుకుల. సోమేశ్వర గురుకుల. ఆలయం శుభ్రపరిచి ఆలయానికి మండలంలోని మొగిలి. మొగిలి వారి పల్లి. బలిజిపల్లి. టేకుమంద. బంగారుపాళ్యం. ఇందిరమ్మ కాలనీ. జిల్లాలోని పలమనేరు. చిత్తూరు. బైరెడ్డిపల్లి. కుప్పం. జిల్లా గార్జిల్లా అన్నమయ్య జిల్లా. బాలాజీ జిల్లా. రాష్ట్రముగా రాష్ట్రం తమిళనాడు కర్ణాటక రాష్ట్రాల నుండి. సోమవారం కాడముతో ముగిలేశ్వర స్వామి ఆలయంలో మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని సర్ప దోష నివారణ పూజలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఆలయానికి తరలివచ్చిన భక్తులకు ఆలయ సిబ్బంది. ఆలయ ఇన్స్పెక్టర్ శరవణ. మధు. బాలాజీ. భక్తులకు అన్ని వసూలు ఏర్పాటు చేశారు. ఆలయం తరలివచ్చిన భక్తులకు ఆలయ సిబ్బంది ఆధ్వర్యంలో మహిళా భక్తులకు పసుపు కుంకుమ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు భక్తులు పాల్గొన్నారు

## ఉపాధి హామీ పథకం నిర్వీర్యంమయ్యేల నిర్ణయం సరికాదు.



సత్యవేడు, ఫిబ్రవరి 02,మనం న్యూస్.ఉపాధి హామీ పథకం నిర్వీర్యంమయ్యేల వికసిత్భారత్ జిరాంజీ పేరుతో కొత్త చట్టాన్ని తీసుకురావడం సరికాదని సత్యవేడు నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి చిన్నిరాజ్ అన్నారు.సోమవారం మండల పరిషత్ కార్యాలయం ఎదుట సిపిఐ ఆధ్వర్యంలో పలువురు ఉపాధి కూలీలు ఆందోళన చేశారు.ఈ సందర్భంగా నియోజకవర్గ సిపిఐ నాయకుడు చిన్నిరాజ్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని మునుపటిలాగా యధాతధంగా కొనసాగించాలని డిమేండ్ చేశారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ పేరును తొలగించి వికసిత్ భారత్ పేరుతో ఉపాధి హామీ పథకాన్ని తీసుకురావడం హేతుబద్ధంగా లేదన్నారు.గతంలో ఈ పథకానికి 90 శాతం నిధులు కేంద్ర ప్రభుత్వం సమకూర్చిందన్నారు.అయితే ప్రస్తుతం కేంద్రం తీసుకొచ్చిన ఈ పథకానికి రాష్ట్ర ప్రభుత్వం కూడా నిధులు విడుదల చేయాల్సి ఉందన్నారు.దీంతోపాటు ఉపాధి కూలీలకు 200 రోజులు పని దినాలు పెంచాల్సింది పోయి సద్భినంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్నారని ఇది సరైన నిర్ణయం కాదన్నారు. అ నంతరం స్థానిక ఎంపీడీవో చంద్రశేఖర్, పరిపాలనాధికారి త్రివిక్రమరావుకు చిన్నిరాజ్ వినతిపత్రం అందించారు.

## ఎస్. సి. వి. నాయుడుకి బ్రహ్మోత్సవాలకు ఆహ్వానం



శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 02,మనం న్యూస్: శ్రీకాళహస్తీశ్వర మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యులు ఎస్ సీ వి నాయుడు కు దేవస్థానం అధికారులు అందజేసి బ్రహ్మోత్సవాల్లో పాల్గొనాలని ఆహ్వానించారు. ప్రోటోకాల్ ఏ ఈ ఓ మోహన్, ఆలయ సూపరెంట్ నాగభూషణం యాదవ్ తదితర అధికారులు ఎస్ సి వి నాయుడు ను కలిసి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికలు అందజేశారు. అనంతరం వేద పండితులు ఎస్ సి వి నాయుడు ఆశీర్వదించి తీర్థప్రసాదాలు బహుకరించారు. మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహించాలని, భక్తులకు సదుపాయాలు కల్పించడంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని ఎస్ సి వి నాయుడు సూచించారు. తమవంతు నిర్మాణాత్మ సహకారం అందిస్తామని మాజీ ఎమ్మెల్యే ఎస్ సి వి నాయుడు హామీ ఇచ్చారు.

## పార్టీ కార్యకర్తకు నివాళులు అర్పించిన కార్యక్రమంలో ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం



కుప్పం ఫిబ్రవరి 2 మనం న్యూస్: కుప్పం మండలం కంగుంది పంచాయతీ తిర్ల వాని బండగ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త మురుగేష్ అనారోగ్యం కారణంగా పరమపదించడం తీవ్ర విషాదాన్ని కలిగించింది. వారి ఆత్మకు శాంతి చేకూరాలని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నాను. ఈ విషాద సమయంలో వారి కుటుంబ సభ్యులకు మా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాము.

## బి.ఎస్.ఆర్. జూనియర్ కళాశాలలో విద్యార్థి ఆత్మహత్య పై న్యాయ విచారణ జరపాలి

- యూత్ కాంగ్రెస్ డిమాండ్, తిరుపతి యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బి. వెంకటేష్ గౌడ్




తిరుపతి కలెక్టరేట్, ఫిబ్రవరి 02 (మనం న్యూస్) యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో కలెక్టర్ రేటు ముందు తిరుపతి ఉప్పరపల్లి లోని బి.ఎస్.ఆర్ డిఫెన్స్ జూనియర్ కళాశాలలో ఆత్మహత్య చేసుకున్న విద్యార్థి మృతిపై న్యాయ విచారణ జరిపి కళాశాల గుర్తింపును రద్దు చేయాలని ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ సిటీ ప్రెసిడెంట్ వెంకటేష్ గౌడ్, జిల్లా అధ్యకులు ప్రేమ్ సాగర్ , ఎన్ ఎస్ యూ ఐ తిరుపతి సిటీ ప్రెసిడెంట్ షేక్ జావిద్ మాట్లాడుతూ జనవరి 22న చిత్తూరు జిల్లా వెదురు కుప్పం మండలం పాతగుంట గ్రామానికి చెందిన విద్యార్థి తులసి రెడ్డి అనుమానాస్పద స్థితిలో ఆత్మహత్య చేసుకున్నాడు.విద్యార్థి కళాశాల హాస్టల్ లో ఆత్మహత్య చేసుకున్నప్పటికీ, కొన ఊపిరితో ఉన్న తులసి రెడ్డిని రుయా ఆసుపత్రికి చేర్చిన యాజమాన్యం పత్తా లేకుండా పారిపోయిందని, విద్యార్థి స్నేహితులే తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చారని చెప్పారు మరోవైపు విద్యార్థి మరణానికి కారణాలు బహిర్గతం చేయకుండా కళాశాల యాజమాన్యం కుటుంబానికి 11 లక్షల రూపాయలు ఇచ్చి సర్దుబాటు చేయడంలో కుట్ర ఉందని, గత మూడేళ్లుగా బోర్డు ఆఫ్ ఇంటర్ మీడియట్ నుంచి అనుమతులు లేకున్నా కళాశాల నడుస్తోందని, ఆర్ ఐఓ, అధికారులు నోటీసులు ఇవ్వకుండా చర్యలు తీసుకోవడం లేదని తెలియజేశారు. ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థల్లో విద్యార్థుల ప్రాణాలకు రక్షణ కల్పించాలని, బి.ఎస్.ఆర్ విద్యాసంస్థల గుర్తింపును రద్దు చేయాలని కోరారు. కలెక్టర్ వెంకటేశ్వర్లు సార్ గారు సానుకూలంగా స్పందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రేమ్ సాగర్ యూత్ కాంగ్రెస్ నాయకులు ఏ వంశీకృష్ణ ఎం హరికృష్ణ పురుషోత్తం చంద్రశేఖర్ నాయక్, ఎన్ ఎస్ యు ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ మన్సూర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సత్యవేడులో వాహన తనిఖీలు.



సత్యవేడు, ఫిబ్రవరి 02,మనం న్యూస్. సత్యవేడు లో స్థానిక పోలీసులు విస్తృతంగా వాహనాల తనిఖీలు చేపట్టారు. సోమవారం సత్యవేడు టు వరదయ్యపాలెం మార్గంలో నీలితొట్టికండ్రిగవద్ద అడిషనల్ ఎస్ఐ లావణ్య ఆధ్వర్యంలో హెడ్ కానిస్టేబుల్ భాస్కర్ రెడ్డి,ఈశ్వర్ రెడ్డి బృందం వాహ నాల నుత నిఖీచేశారు. వాహ నాలకు సంబంధించినరికార్డులను,డ్రైవింగ్ లైసెన్స్ ల ను పరిశీలించారు.ఈ క్రమంలో రికార్డులు సక్రమంగా లేనివి,డ్రైవింగ్ లైసెన్సు, హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలు నడిపిన వారికిజరిమానావిధించారు.దీంతోపాటు గతంలో జరిమానా విధించి ఈ చలానా పెండింగ్లో ఉన్న వాటిని కూడా వాహనదారుల నుంచి రాబట్టారు.

## బాలుర గురుకుల పాఠశాల ప్రవేశానికి దరఖాస్తులు స్వీకరణ.



సత్యవేడు, ఫిబ్రవరి 02,మనం న్యూస్.సత్యవేడు జ్యోతిబాపూలే బాలుర గురుకుల పాఠశాలలో ఐదవ తరగతి ప్రవేశానికి, 6,7 8 తరగతిలో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీ కోసం ప్రవేశ పరీక్షలు నిర్వహించడానికి అర్హులైన అభ్యర్థులు దరఖాస్తులను సమర్పించుకోవాలని స్థానిక బాలుర గురుకుల పాఠశాల ప్రధానఆచార్యులు నారాయణస్వామి తెలిపారు. 2026–27 విద్యా సంవత్సరానికి గాను ఐదవ తరగతి ప్రవేశానికి,అలాగే 6,7,8 తరగతులలో మిగిలిపోయిన సీట్ల భర్తీ కోసం ప్రవేశ పరీక్షలు జరుగుతుందన్నారు.ఇందు నిమిత్తం అభ్యర్థులు వారి దరఖాస్తులను హెచ్ టి టి పి ఎస్: ఎం జె పి ఏ పి.బి సి డబ్ల్యు ఆర్ ఇ ఐ ఎస్. ఏపీసిఎఫ్ ఎస్ఎస్.ఐఎన్/ వెబ్ సైట్లో వెళ్లి ఆన్లైన్ ద్వారా దరఖాస్తులను సమర్పించుకోవాలని ఆయన వివరించారు.ఐదవ తరగతి ప్రవేశానికి గాను ప్రవేశ పరీక్ష 2026 ఏప్రిల్ 12 వ తేదీ,బ్యాగ్లాగు ప్రవేశాలకు గాను ఏప్రిల్ 19వతేదీజరుగుతుందన్నారు.మరింత సమాచారం కోసం 7893306450,7989369198 మొబైల్నెంబర్లనుసంప్రదించాలన్నారు.

## మాజీ మంత్రి జోగి రమేష్ పై కేసు నమోదు

- తిరుపతి రూరల్ టిడిపి అధ్యక్షుడు ఈశ్వర్ రెడ్డి




తిరుపతి రూరల్, ఫిబ్రవరి 02 (మనం న్యూస్) వైఎస్ఆర్సిపి మాజీ మంత్రి జోగి రమేష్ తో పాటు మరికొందరిపై తిరుపతి రూరల్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేశారు. ఆదివారం సాయంత్రం జరిగిన విలేకరుల సమావేశంలో ప్రజలను రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యలు చేశారని... ఆరోపణలు ఉన్నాయి. తిరుపతి రూరల్ మండలం పెరుమళ్ళపల్లి కి చెందిన ఈశ్వర్ రెడ్డి ఫిర్యాదు మేరకు. క్రైమ్ నెంబర్: 43/2027 లో 196(1),292,351( 2)352,353(161 (2)),49r/ డబల్యూ 3(5)బి.ఎన్.ఎస్ సెక్షన్ల కింద నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న తిరుపతి రూరల్ సీఐ చిన్న గోవిందు.

## పంచాయతీ కేంద్రం కాగితిలో జన విజ్ఞాన వేదిక. మూఢనమ్మకాలపై పలువురు వక్తలు సూచనలు.



చౌడేపల్లి ఫిబ్రవరి 2 మనం న్యూస్: మూడ నమ్మకాలతో సమాజం తిరోగతి పాలవుతుందని పలువురు వక్తలు అన్నారు సోమవారం పంచాయతీ కేంద్రం కాగతిలో గల ప్రాథమికోన్నత పాఠశాల నందు జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మూఢనమ్మకాలు మంత్ర తంత్రాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు ఇటీవల పాఠశాలకు చెందిన ఓ బాలుడు క్షుద్ర పూజల వల్ల మరణించాడని విద్యార్థులు పాఠశాలకు గైహరాజరయ్యారు దీంతో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డి పాల్గొన్నారు ఈ సందర్భంగా పలువురు ప్రసంగిస్తూ మంత్ర తంత్రాలు దెయ్యాలు వంటి వాటిని నమ్మరాదన్నారు ధైర్యంతో ముందుకు నడిచి ఇబ్బందులు లేకుండా గడపాలన్నారు విద్య ఒక్కటే జీవన ప్రమాణంగా కొనసాగాలన్నారు మూడ నమ్మకాలు వల్ల విద్యార్థులు విద్యకు దూరంగా ఉండరాదని అలా చేస్తే అన్ని రంగాల్లోనూ వెనుకబడతారన్నారు ముఖ్యంగా తల్లిదండ్రులు పిల్లలకు ధైర్యాన్ని నూరిపోయారని అలా కాకుండా మంత్రాలు తంత్రాలు అంటూ మూఢవిశ్వాసాలు పెట్టరాదని ఈ సందర్భంగా వారు అన్నారు ఈ మేరకు మ్యాజిక్ ద్వారా పలు సన్నివేశాలను అంశాలను విద్యార్థులు వారి తల్లిదండ్రులకు వివరించారు అనంతరం అందరూ విద్య కోసం పాఠశాలకు రావాలని అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక ప్రతినిధులు హరినాథ్ శర్మ యుగంధర్ గిరిధర్ మూర్తి ఎస్ కే యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ వెంకటరెడ్డి ఎంపీడీవో లీలా మాధవి ఎస్సై నాగేశ్వరరావు ప్రకృతి వనం ప్రసాద్ ఎంఈఓ కేశవరెడ్డి ఉపాధ్యాయులు గ్రామస్తులు విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు


## బీసీ కాలనీలో ఉద్రిక్తత.

- సిఐ సాయి ప్రసాద్. తాసిల్దార్ పార్వతి .చొరవతో సద్దుమణిగిన పరిస్థితి.. చౌడేపల్లి ఫిబ్రవరి 2 మనం న్యూస్...



బాబు జగజీవన్ రామ్ స్థలంలో దేవుడి విగ్రహాన్ని పెట్టారని ఎమ్మార్పీఎస్ ఎండిపిఎస్ నాయకులు రెవెన్యూ పోలీసు లకు వినతిపత్రం అందిస్తూ నిరసన వ్యక్తం చేశారు తమ స్థలం ఇప్పించాలని వారు ఇరు అధికారులను కోరారు అయితే అది ప్రభుత్వ స్థలమని తాము వినాయకుడి దేవాలయం నిర్మించాలని విగ్రహం పెట్టామని కాలనీవాసులు అనడంతో అక్కడ తీవ్ర ఉద్క పరిస్థితి ఏర్పడింది వెంటనే తహసిల్దార్ పార్వతి పుంగనూరు రూరల్ సీఐ సాయి ప్రసాద్ ఎస్సై నాగేశ్వరరావు సంఘటన స్థలానికి చేరుకొని ఇరువర్గాలకు నస చెప్పి పరిస్థితి సర్దుమనిశారు అయితే ఇప్పటికే ఆ స్థలంలో ప్రభుత్వ స్థలమని బోర్డు ఏర్పాటు చేశామని ఎవరు అతిక్రమించరాదని రెవెన్యూ అధికారులు అంటున్నారు ఎవరు ఎలాంటి చట్ట వ్యతిరేక పనులకు పాల్పడితే చర్యలు తీసుకుంటామని సీఐ సాయి ప్రసాద్ హెచ్చరించారు అనంతరం పరిస్థితి సద్దుమణిగింది

## చిత్తూరు జిల్లా మహిళావిభాగ కార్యవర్గాన్ని జిల్లా బిజెపి అధ్యక్షుడు జగదీశ్వర్ నాయుడు






రామకుప్పం( ఫిబ్రవరి02): మనం న్యూస్ ప్రధాన కార్యదర్శిలు అట్లూరి శ్రీనివాసులు, గౌని వారి విజయ్ కుమార్ ప్రకటించారు జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలుగా వీకోటకు చెందిన కవితా రాజు, ఉపాధ్యక్షురాలుగా రామకుప్పం కు చెందిన బెల్లాల నాగలక్ష్మి , ప్రమీల పలమనేరు, అపర్ణ పూతలపట్టు, ఢిల్లీ రాణి చిత్తూరు, అరుణ నగిరి, ప్రధాన కార్యదర్శులుగా అరుణ పలమనేరు, కార్యదర్శులుగా అమరావతి రామకుప్పం స్నేహభారతి గంగాధర నెల్లూరు, మీరా నగిరి కోశాధికారిగా జరీనా బేగం చిత్తూర్ నియమించినట్లు పేర్కొన్నారు మహిళా మోర్చా నియామకం పట్ల రామకుప్పం మండలం బిజెపి మండల అధ్యక్షురాలు రాణి జనార్దన్ రెడ్డి ప్రధాన కార్యదర్శి బి నాగరాజు నరేంద్ర కుమార్ ఏపీ స్టేట్ కౌన్సిల్ సభ్యుడు ఆంజనేయప్ప,సోషల్ మీడియా ప్రతినిధిలోకనాథ్ రెడ్డి రామకుప్ప మండల బిజెపి కమిటీ

# పార్టీకి కార్యకర్తలే పట్టుకొమ్మలు.

- స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ నల్లారి తిమ్మారెడ్డి.



కలికిరి ఫిబ్రవరి 2 మనం న్యూస్ :కార్యకర్తలు లేని పార్టీ మనుగడ అసాధ్యమని,ఏ పార్టీకైనా కార్యకర్తలే పట్టుకొమ్మలని స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ మరియు ఉమ్మడి రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ చైర్మన్ నల్లారి తిమ్మారెడ్డి అన్నారు.పత్తేగడ గ్రామ పంచాయితీ లోగల శ్రీ అంకాలమ్మ దేవాలయం పాదాల వద్ద జరిగిన సంస్థాగత ఎన్నికల నేపథ్యంలో జరిగిన "రచ్చబండ" కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తల అందరి సమక్షంలో అందరి ఆమోదం, ఏకాభిప్రాయం మేరకు గ్రామ కమిటీ అధ్యక్షునితోపాటు వివిధ అనుబంధ విభాగాల అధ్యక్షులను, జనరల్ సెక్రటరీలను, సెక్రటరీలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా ఆదుకుంటానని భరోసా కల్పించారు. పార్టీకి వెన్నంటి ఉండి, కష్ట కాలంలో పార్టీ అభివృద్ధికి కృషి చేసిన వారికే పదవులు దక్కుతాయన్నారు. పార్టీ బలోపేతానికి కృషిచేసిన ఏ ఒక్క కార్యకర్తను వదలబోమని,వారికి సముచిత స్థానం కల్పించడమే ధ్యేయంగా పనిచేస్తామన్నారు. పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ కలిసి మెలిసి పనిచేయాలని సూచించారు.గత వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి హయాంలో గడిచిన ఐదు సంవత్సరాల కాలంలో ఎలాంటి అన్యాయ, అక్రమాలకు తావు లేకుండా నీతి,నిజాయితీ, నిబద్ధత కూడిన పనులు మాత్రమే జరిగాయనీ, ప్రస్తుత కూటమి ప్రభుత్వం పడినప్పుటి నుండి అక్రమార్జనకు తలుపులు బార్లు తెరచి,జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా జరిగిన, జరుగుతున్న పనులలో అవినీతి, అక్రమాలు కోకొల్లలు అన్నారు. జరగబోవు స్థానిక సంస్థల, సాధారణ ఎన్నికలలో కార్యకర్తలు తమ సత్తాను ఓటు రూపంలో తెలియచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ ఇక్బాల్ అహ్మద్ ఖాన్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అన్నమయ్య జిల్లా ఉపాధ్యక్షులు నల్లారి శ్రీకర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు చింతల రమేష్ కుమార్ రెడ్డి, పీలేరు నియోజకవర్గం హక్కు చట్టం అధ్యక్షులు మద్దిరాళ్ళ మల్లికార్జున,మండల ఉపాధ్యక్షులు వేంపల్లి బావాజీ మరియు వాసు నూరి వెంకటపతి, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు వేంపల్లి ఖాదర్ భాష, మండల వాణిజ్య విభాగమ అధ్యక్షులు గుండ్లూరు రాజగోపాల్, గుట్టపాలెం గ్రామ కమిటీ అధ్యక్షులు ద్వారకనాథ్ రెడి, వాసునూరి విజయ్ కుమార్, అక్కులప్ప, రెడ్డప్ప, ప్రతాప్, రఘు, వాసునూరి మునెయ్య, బొజ్జ సిద్దయ్య, మదన, గోపెమ్మ తదితరులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మెకానిక్ కమిటీ హాలుకు వినతి

- సానుకూలంగా స్పందించిన తుడా చైర్మన్ దివాకర్ రెడ్డి
- తిరుమల డిపో అధ్యక్షులు మైనార్ శ్రీనివాసులు
- టూ వీలర్స్ మెకానిక్ అసోసియేషన్ వారుసన్మానించారు.






తిరుపతి ఫిబ్రవరి 2 మనం న్యూస్ : తిరుపతి టూ వీలర్స్ మెకానిక్ అసోసియేషన్ అధ్యక్షులు రావులమ్మ రెడ్డి నాయకత్వంలో తిరుమల డిపో గౌరవాధ్యక్షులు నైనారు శ్రీనివాసులు ఆధ్వర్యంలో తిరుపతి టూ వీలర్స్ మెకానిక్ సోదరులు అందరూ కలిసి తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ కార్యాలయంలో చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డిని కలిసి మర్యాద పూర్వకంగా కలిసి దృశ్యాలు వాళ్ళు కప్పి పుష్పవిచ్చానందించి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి జ్ఞాపికను అందజేసి తిరుపతి మెకానిక్ అసోసియేషన్ కార్యాలయానికి స్థలం కేటాయించాలని విన్నవించుకోవడం జరిగింది అందుకు చైర్మన్ దివాకర్ రెడ్డి సానుకూలంగా స్పందించారని. తిరుపతి టు వీలర్ మెకానిక్ అసోసియేషన్ సభ్యులకు కమ్యూనిటీ హాల్ మంజూరుకు తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి సానుకూలంగా స్పందించారని 2 వీలర్ మెకానిక్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు తెలిపారు..సోమవారం తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ కార్యాలయంలో తిరుమల డిపో గౌరవ అధ్యక్షులు నైనారు శ్రీనివాసులు ను మరియు తుడా చైర్మన్ దివాకర్ రెడ్డి లను ఘనంగా సన్మానించిన తిరుపతి జిల్లా టూ వీలర్ మెకానిక్ అసోసియేషన్ అధ్యక్షులు ముని రెడ్డి మరియు మెకానిక్ సోదరులు విచ్చేసి తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డిని కలిసి కమిటీ సభ్యులు అందరు తరఫున కమ్యూనిటీ హాల్కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా తుడా చైర్మన్ మెకానిక్ సోదరులను ఉద్దేశించే మాట్లాడుతూ, తిరుపతి పవిత్ర పుణ్యక్షేత్రంలో ద్విచక్ర వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించే విధంగా చర్యలు చేపట్టాలని,బండి రిపేరుకు వచ్చే సమయంలో హెల్మెట్ ఉంటేనే రిపేర్ చేసే విధంగా మరియు అధిక శబ్దాన్ని కలిగించే సైలెన్సర్లకు రిపేరు చేయడం జరగదని, నోటీసు బోర్డును ప్రతి మెకానిక్ సోదరుడు షాప్ ఎదుట ఏర్పాటు చేసుకోవాలని తెలిపినట్లు మునిరెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు.ఈ అధ్యక్షుడు: ఏ. ముని రెడ్డి సెక్రటరీ:ఎన్. గురునాథ చారి గౌరవాధ్యక్షుడు:టి. జలంధర్ జనరల్ సెక్రెటరీ : పి లక్ష్మణరావు ట్రెజరర్: గౌస్ బాషా. ఎస్.వైస్ ప్రెసిడెంట్: వి. ప్రభు జాయింట్ సెక్రెటరీ: పి. తేజ రెడ్డి కమిటీ ఇంచార్జ్: ఎం. కేశవ ఆచారి కమిటీ మెంబర్స్: బి. నాగరాజు, జి. మురగ, తరుణ్, కె. మురగ,బి. పాపయ్య, ఇంద్ర తదితరులు పాల్గొన్నారు.

# 12న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

- నాలుగు లేబర్ కోడ్స్ రద్దుచేయాలి
- కమిషనర్ రమాదేవికి సిఐటియు నాయకులు వినతి



బి.కొత్తకోట ఫిబ్రవరి 2 మనం న్యూస్ : కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ లేబర్ కోడ్ల రద్దు కోసం ఫిబ్రవరి 12న కేంద్ర కార్మిక సంఘాలు,రైతు,వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో తలపెట్టిన దేశవ్యాపిత సార్వత్రిక సమ్మెను అన్నమయ్య జిల్లాలో విజయవంతం చేయాలని సిఐటియు నాయకులు కె.నాగభూషణ్,కె.ఉమా మహేశ్వర రావు,ఎస్.జ్యోతిబసు,ఏ. రామాంజులు, జి. వెంక టేష్, బి. శివ కుమార్, రామ కృష్ణ తదితరులు పిలుపునిచ్చారు.ఈ మేరకు సోమవారం బి.కొత్త కోట నగర పంచాయతీ కమిషనర్ బి.రమాదేవికి మెమోరాండం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో పేద కార్మిక,రైతాంగ ఓట్లతో అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం కార్మిక,రైతాంగ,వ్యవసాయ కూలీల వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ,కార్పొరేట్లకు అనుకూలంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్నదని వారు ఆరోపించారు.బ్రిటీష్ కాలంలో అనేక పోరాటాలు,త్యాగాలతో సాధించుకున్న 44 కార్మిక చట్టాల స్థానంలో నరేంద్ర మోదీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చి కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా చట్టాలు మార్చిందని ధ్వజమెత్తారు.రైతు,కార్మిక హక్కులను కాలరాస్తోందన్నారు. కార్మికులు ప్రశ్నించే తత్వాన్ని కోల్పోయే ప్రమాదకర చట్టాలను ఈ ప్రభుత్వం తీసుకొస్తుందని,మాట్లాడే స్వేచ్ఛను హరిస్తోందన్నారు.వీటిని తిప్పి కొట్టేందుకే కార్మిక సంఘాలు ఐక్య పోరాటాలు నిర్వహించాలని కోరారు.అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కోట్లాదిమంది కార్మికులకు రావాల్సిన సంక్షేమ బోర్డు నిధులు ఇంతవరకు అందలేదని విమర్శించారు.మోదీ సర్కార్ ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తోందన్నారు. ఎనిమిది గంటల పని విధానాన్ని 12 గంటలకు పెంచుతోందన్నారు.ఇది కార్మిక వ్యతిరేక ప్రభుత్వమని విమర్శించారు.ఈ తరుణంలో కోట్లాది మంది కార్మికులు ఫిబ్రవరి 12న చేపట్టే సార్వత్రిక సమ్మెలో పాల్గొనాలని కోరారు.రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల సందర్భంగా లేబర్ కోడ్లు,పని గంటలకు వ్యతిరేకంగా,కనీస వేతన బోర్డు,భవన కార్మిక సంక్షేమ బోర్డు కోసం అసెంబ్లీలో శాసనసభ్యులు మాట్లాడాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు పాల్గొన్నారు.

# టిటిడి బర్డ్ ఆసుపత్రిని పరిశీలించిన - టిటిడి జేఈవో (వైద్యం & విద్య) డా. ఎ. శరత్

- బర్డ్ లో అందుతున్న వైద్యం పట్ల రోగుల ముఖాలలో సంతోషం కన్పిస్తోంది
- సర్జరీలకు వెయింట్ సమయాన్ని తగ్గించేందుకు చర్యలు



తిరుపతి(టిటిడి), ఫిబ్రవరి 2,మనం న్యూస్:టిటిడి బర్డ్ ఆసుపత్రిలో అందుతున్న వైద్యం పట్ల చికిత్స పొందుతున్న రోగుల ముఖాలలో చాలా సంతోషం కనిపిస్తోందని టిటిడి జేఈవో (వైద్యం & విద్య) డా. ఎ. శరత్ వెల్లడించారు. బర్డ్ డైరెక్టర్ డా. జి. జగదీశ్ తో కలిసి జేఈవో డా. ఎ. శరత్ సోమవారం బర్డ్ ఆసుపత్రిని పరిశీలించారు.ఈ సందర్భంగా జేఈవో (వైద్యం & విద్య) మాట్లాడుతూ, బర్డ్ ఆసుపత్రిని జాతీయ స్థాయిలో నిలబెట్టేలా వైద్య సేవలు అందించాలని కోరారు. బర్డ్ ఆసుపత్రిలో సర్జరీల సమయాన్ని తగ్గించేందుకు చర్యలు చేపట్టాలని వైద్యులకు సూచించారు. ప్రస్తుతం నెలకు 10 వేల ఓపీలు, 7 వేల సర్జరీలు జరుగుతున్నాయని, ఓపీ సేవలను, సర్జరీల సంఖ్యను మరింత పెంచేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. సర్జరీలకు వెయిటింగ్ సమయాన్ని తగ్గించేందుకు అవసరమైన మౌళిక సదుపాయాలు, వైద్యులు, సిబ్బంది, మందులు, పరికరాలను సమకూర్చుకోవాలని కోరారు. మోకాలి మార్పిడి, తదితర శస్త్ర చికిత్సలకు ఉపయోగించే అవసరమైన పరికరాలను మరింత నాణ్యంగా ఉండే వాటిని ఎంపిక చేసుకోవాలన్నారు. కృత్రిమ కాలు తయారీకి అవసరమైన సిబ్బందిని, వస్తు సామాగ్రిని ఏర్పాటు చేసుకోవాలన్నారు. బర్డ్ లో వైద్య సేవలకు గ్రామీణ ప్రాంతాల రైతులకు, నిరుపేదలు వస్తున్నారని వారికి మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు. దివ్యాంగ పిల్లలకు సర్జరీలను తక్షణం చేయాలని, జాయింట్ రీప్లేస్మెంట్ లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని వైద్యులకు సూచించారు.అనంతరం బర్డ్ ఆసుపత్రిలో రోగులు, వారి సహాయకులకు అందుతున్న సదుపాయాలు, వైద్య సేవలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం అత్యవసర వార్డు, జనరల్ వార్డు, ఓపి వార్డులను, కృత్రిమ కాలు తయారీ విధానాన్ని పరిశీలించి పలు సూచనలు చేశారు. ఆస్పత్రిలో అందిస్తున్న వైద్య సేవలు, అన్నప్రసాదాల నాణ్యత గురించి రోగులతో మాట్లాడి వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రోగులు టిటిడి అందిస్తున్న సౌకర్యాలపై సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బర్డ్ మెడికల్ సూపరింటెండెంట్ డా. వెంకట రెడ్డి, ఎస్ ఈలు వేంకటేశ్వర్లు, మనోహరం, నరసింహ మూర్తి, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సిఎం చంద్రబాబునాయుడు నియంతలా వ్యవహరిస్తున్నారు

- కూటమి ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్ చేస్తోంది
- మదనపల్లె వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ విమర్శలు
- శాంతిభద్రతలపై టూ టౌన్ పోలీసులకు వినతిపత్రం అందజేసిన వైసిపి నాయకులు



మదనపల్లె, ఫిబ్రవరి 2,మనం న్యూస్: శ్రీవారి లడ్డూలో ఎటువంటి జంతువుల కొవ్వు కలవలేదని NDDB/NDRI నివేదిక తేల్చినా, ఫ్లెక్సీలు కట్టి వైయస్ ఆర్ సీపీపై తప్పుడు ప్రచారం చేస్తారా? ఇది డైవర్షన్ పాలిటిక్స్ లో భాగమే అని మదనపల్లె వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ విమర్శలు గుప్పించారు. సిఎం చంద్రబాబునాయుడు నియంతల వ్యవహరిస్తూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని ఆరోపిస్తూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పిలుపుమేరకు పవిత్రమైన తిరుమల, తిరుపతి ప్రసాదం కల్తీ విషయం, రాష్ట్రంలో శాంతి భద్రతలకు సంబంధించి చర్యలు తీసుకోవాలని కోరుతూ నిస్సార్ అహమ్మద్ ఆధ్వర్యంలో మదనపల్లె టూ టౌన్ పోలీసులకు వైసిపి నాయకులు వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా నిస్సార్ అహమ్మద్ మాట్లాడుతూ వైయస్సార్ సిపికి వ్యతిరేకంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను తొలగించమని అంబటి రాంబాబు అడిగితే దాడులు, హత్యాయత్నం చేయిస్తారా?, ఏపీలో ప్రజాస్వామ్య రాజ్యం నడుస్తుందా..? అని ఈ సందర్భంగా నిస్సార్ అహమ్మద్ ప్రశ్నించారు. డైవర్షన్ పాలిటిక్స్ లో భాగంగా సిఎం చంద్రబాబునాయుడు ఇలాంటి చర్యలకు దిగుతున్నారని ఆరోపించారు. ప్రజలను భయభ్రాంతులకు గురి చేసి, రాక్షస పాలన సాగిస్తున్నారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం వైసిపి నాయకులు, కార్యకర్తలను భయభ్రాంతులకు గురి చేయడం జరుగుతోంది. బిసి □నాయకుడు జోగి రమేష్ ను సైతం ఇబ్బందులు పడుతున్నారు. బీహార్ రాష్ట్రాన్ని మించి అరాచకాలు జరుగుతున్నాయి. దేశం మొత్తం ఆంధ్ర రాష్ట్ర వైపు చూస్తున్నాయి.

## ప్రజాక్షేత్రంలో బిజెపి నాయకులు కార్యకర్తలు

- రామకుప్పంలో జనతా వారధి ప్రారంభం



రామకుప్పం( ఫిబ్రవరి02) మనంన్యూస్:ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బిజెపి అధ్యక్షులు పివిఎన్ మాధవ్ గారు చిత్తూరు జిల్లా బిజెపి అధ్యక్షులు జగదీశ్వర్ నాయుడు ప్రధాన కార్యదర్శిలు అట్లూరి శ్రీనివాసులు విజయ్ కుమార్ ఆదేశాలతో గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలు సమస్యలు పరిష్కారం కొరకు జనతా వారిది కార్యక్రమం చేపట్టాలని ఆదేశించారు దానిలో భాగంగా సోమవారం రామ కుప్పం మండల పరిషత్ కార్యాలయం వద్ద రామకుప్పం మండలం బిజెపి అధ్యక్షులు శ్రీమతి రాణి జనార్దన్ రెడ్డి, స్టేట్ కౌన్సిల్ సభ్యులు ఆంజనేయప్ప, ఆధ్వర్యంలో జనతా వారిది కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు మండల అధ్యక్షులు వెంకటరమణ రాష్ట్ర గ్రంథాలయ బోర్డ్ డైరెక్టర్ మునుస్వామి ఎస్సీ ఎస్టీ సెల్ సభ్యులు జయశంకర్ క్లస్టర్ ఇంచార్జి రవి రెడ్డి టిడిపి మాజీ అధ్యక్షులు ఆంజనేయ రెడ్డి ఆనంద్ రెడ్డి సంఘీభావం తెలిపారు మీరు చేస్తున్న పని చాలా మంచి పని ప్రజా ప్రజాక్షేత్రంలో పనిచేయడం చాలా గొప్ప విషయమని బిజెపి నాయకులను అభినందించారు వికలాంగులకు సంబంధించి మండల కేంద్రంలోని వైద్యాధికారులు ఉండి వారికి ధృవపత్రంలో ఇవ్వాలని ఎంపీడీవో లక్ష్మీకాంత్ కి రెవిన్యూ సమస్యలపై తాసిల్దార్ కౌలేష్ కి బిజెపి నాయకులు వినతిపత్రం సమర్పించారు ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ అధ్యక్షులు జయరాం రెడ్డి, రామకుప్పం మండలం బిజెపి ప్రధాన కార్యదర్శిలు బి నాగరాజు నరేంద్ర కుమార్, , కార్యదర్శి రవి గురుస్వామి,సోషల్ మీడియా ప్రతినిధి లోకేష్ రెడ్డి బిజెపి నాయకులు మురళి రామచంద్రప్ప సుకుమార్ రెడ్డి ఇంకా పలువురు పాల్గొన్నారు

## ఎం జె పి గురుకుల పాఠశాలల్లో బ్యాక్ లాగ్ ప్రవేశాలకు దరఖాస్తులు చేసుకోండి.

- ఎంజేపీ జిల్లా కన్వీనర్ సోమశేఖర్.




కలికిరి ఫిబ్రవరి 2 మనం న్యూస్ :ఉమ్మడి చిత్తూరు జిల్లా పరిధిలో ని మహాత్మ జ్యోతిరావు పూలే వెనుకబడిన తరగతుల గురుకుల పాఠశాలల్లో 2026- 27 విద్యా సంవత్సరానికి గాను 5 వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు బ్యాక్ లాగ్ ప్రవేశాలకు విద్యార్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కన్వీనర్ ప్రధానాచార్యులు సోమశేఖర్ పేర్కొన్నారు. ఫిబ్రవరి -4 - 2026 నుండి మార్చి-4 -2026 వ తేదీ వరకు ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా పరిధిలో బాలికల ప్రవేశాలకు కలికిరి, పీలేరు, ఉదయమాణిక్యం, పెద్దపంజాణి, పులిచెర్ల, కుప్పం లలో ఖాళీలు ఉన్నట్లు తెలిపారు. బాలుర ప్రవేశాలకు సదుం, సత్యవేడు, తంబళ్లపల్లి, ఐతే పల్లి, కుప్పం లలో ఖాళీలు ఉన్నట్లు వివరించారు. ధరఖాస్తులు చేసుకునే విద్యార్థుల తల్లిదండ్రులకు వార్షిక ఆదాయం లక్ష రూపాయల లోపు ఉండాలని తెలిపారు. విద్యార్థులు గత విద్యా సంవత్సరం ప్రభుత్వ లేక ప్రభుత్వం చే గుర్తింపు పొందిన పాఠశాలల్లో విద్యనభ్యసించి ఉండాలని తెలిపారు. 5 వ తరగతి విద్యార్థులకు ఏప్రిల్ 12 వ తేదీ ఉదయం 9 గంటలకు పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థులకు ఏప్రిల్ 19 వ తేదీ ఉదయం 9 గంటల కు పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. బ్యాక్ లాగ్ విద్యార్థులకు ఏప్రిల్ 19 వ తేదీ మధ్యాహ్నం పరీక్ష లు నిర్వహించనున్నట్లు తెలిపారు. మరిన్ని వివరాలకు 9000715637, 7989445396, 8523870593 ఫోన్ నంబర్ల ను సంప్రదించాలని కోరారు.

## తెట్టు గ్రామ కమిటీ అధ్యక్షుడిగా నగేష్



కురబలకోట, ఫిబ్రవరి 2, మనం న్యూస్: మండలంలోని తెట్టు గ్రామ వైఎస్సార్ సీపీ అధ్యక్షుడిగా నగేష్ ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. ఆయన మాట్లాడుతూ పార్టీ కోసం పాటుపడతానన్నారు. కేడర్ సహకారంతో ప్రతి పల్లె తిరిగి పార్టీ పటిష్టతకు కృషి చేస్తానన్నారు. ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి ఆధ్వర్యంలో స్థానిక సర్పంచ్ నులక మనోహర్ రెడ్డి, నక్కా రమాదేవి, కొరివి జగన్నాథరెడ్డి, చక్రపాణి తదితర నాయకుల అండదండలతో గ్రామంలో తిరుగులేని విధంగా వైఎస్సార్ సీపీని పటిష్టం చేస్తామన్నారు. అవకాశం కల్పించిన ప్రతిఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు

## ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ గారికి కృతజ్ఞతలు

నగరి దేశమ్మ గుడి పూజారి పి.చెంచయ్య గారు అనారోగ్యంతో ప్రైవేట్ ఆసుపత్రిలో చేరారు.వారి కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ గారిని కలిసి విజ్ఞప్తి చేశారు. వైద్యానికి అవసరమైన ఖర్చుల నిమిత్తం లెటర్ ఆఫ్ క్రెడిట్(LOC) చికిత్స కోసం బిల్ ని నగరి నియోజక వర్గ శాసన సభ్యులు గాలి భాను ప్రకాష్ గారి రిఫరెన్స్ లెటర్ ద్వారా CMRF కార్యాలయానికి పంపించారు. వారి కుటుంబ సభ్యులకు తదుపరి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి LOC రూపం లో మొత్తం ★ 3,39,499 /- లు మంజూరు చేసి ఉన్నారు. కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ గారికి కృతజ్ఞతలు తెలిపారు.

## దేశం వికసిత్ భారత వైపు పయనిస్తూ ఉంది.

- రాష్ట్ర మీడియా అధికార ప్రతినిధి ఆంజనేయ రెడ్డి.



భారతదేశం వికసిత్ భారత వైపు పయనిస్తూ ఉందని బిజెపి రాష్ట్ర మీడియా అధికార ప్రతినిధి ఆంజనేయ రెడ్డి తెలిపారు. సోమవారం తిరుపతి బిజెపి పార్టీ కార్యాలయం నందు పార్టీ జిల్లా అధ్యక్షుడు సామంచి శ్రీనివాస్ అధ్యక్షతన విలేకరుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర మీడియా అధికార ప్రతినిధి ఆంజనేయ రెడ్డి హాజరై మాట్లాడారు. దేశంలో వరుసగా తొమ్మిది సార్లు నరేంద్ర మోడీ ప్రధాని మంత్రి గా ఉంటూ, తొమ్మిది సార్లు మన దేశ ఆర్థిక బడ్జెట్ ను ప్రవేశపెట్టిన ఏకైక మహిళ నిర్మల సీతారామన్ అని తెలిపారు. ప్రవేశపెట్టిన దేశ బడ్జెట్ ఎంతో ఆశాజనకంగా ఉందని, ఈ బడ్జెట్ అందరికీ సమపాలల్లో న్యాయం జరుగుతుందని తెలిపారు. ఈ బడ్జెట్ వలన మన ఆంధ్రప్రదేశ్ కు rare earth మైనింగ్, మత్స్యకారుల కోసం, ఎక్కువగా కేటాయింపులు జరిగాయని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ కి సంబంధించిన అంతవరకు ఉన్న ప్రాజెక్టుల కోసం రావాల్సిన నిధులను విడుదల చేయడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. దాదాపు ఈ బడ్జెట్ వల్ల కోట్ల మంది పేదలు వారి యొక్క ఆర్థిక పరిస్థితి బాగుపడుతుందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ సంబంధించిన రైల్వే, రోడ్డు మార్గ రోడ్లు గాని ప్రతి ఒక్కటికి నిధులు విడుదల చేయడం పట్ల చాలా సంతోషంగా ఉందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర మీడియా ప్యానలిస్ట్ గాలి పుష్పలత, జిల్లా ప్రధాన కార్యదర్శి నరేష్ బాబు జిల్లా ఉపాధ్యక్షురాలు అనూష రామకృష్ణ, జిల్లా ఉపాధ్యక్షురాలు వేదవతి రాయల్ ఐటీ సెల్ కన్వీనర్ రెడ్డి బాబు, మీడియా విభాగం హరి మరియు బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.



## వెంకటాపురం రైతులకు రాజముద్రతో పట్టాదారు పుస్తకాలు పంపిణీ.

ఏర్పేడు, పిబ్రవరి 02,మనం న్యూస్. మండలంలోని సీతారాంపేట పంచాయతీ వెంకటాపురం గ్రామ రైతులకు మీ భూమి – మీ హక్కు కార్యక్రమం కింద రాజముద్రతో కూడిన పట్టాదారు పుస్తకాలను ఏర్పేడు తహసీల్దార్ భార్గవిసోమవారం అర్హులైన రైతులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భూమిపై రైతులకు సంపూర్ణ హక్కులు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. భూ రికార్డుల్లో స్పష్టత రావడంతో పాటు రైతులకు బ్యాంకు రుణాలు, ప్రభుత్వ పథకాలాలబ్ది సులభంగా అందుతుందని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమం లో ఏర్పేడు మండల అధ్యక్షులు పేరం నాగరాజు నాయుడు,ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంధాలయ చైర్మన్ రెడ్డి వారి గురువారెడ్డి, టిడిపి పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ పేరం ధనంజయులు నాయుడు, నైనూరు పున్నారావు, శివశంకర్ రెడ్డి, పి ఎస్ సి ఎస్ చైర్మన్ మహేష్ రెడ్డి, సూరి నాయుడు, బాబు నాయుడు బాబు నాయుడు, కృష్ణవేణి, రాఘవేంద్ర,గుణా యాదవ్, రాచేటి సుబ్రహ్మణ్యం, కేశినేని సుబ్రహ్మణ్యం, నాగేశ్వరరావు, శీను, వెంకటయ్య, సుబ్రహ్మణ్యం రెడ్డి, మనోహర్ నాయుడు, సదాశివపురం డీలర్ తులసి మునెయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

## స్పర్శ కుష్టు వారిపై అవగాహన కార్యక్రమం.



రామకుప్పం(ఫిబ్రవరి02): మనంన్యూస్: రాష్ట్రంలో కుష్టు రోగ నివారణ లక్ష్యంగా ప్రజలందరూ వ్యాధిపట్ల అప్రమత్తంగా ఉండి రాష్ట్రాన్ని కుష్టు రహిత రాష్ట్రంగా తీర్చిదిద్ద డానికి తమ సహాయ సహకారాలు అందించాలని రామకుప్పం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వెంకటరమణ మాజీ అధ్యక్షుడు ఆంజనేయ రెడ్డి మాజీ సర్పంచ్ సీతాపతి పేర్కొన్నారు. సోమవారం వారు రామకుప్పం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు స్పర్శ కుష్టు వ్యాధిపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా పాల్గొన్న వారు మాట్లాడుతూ కుష్టు వ్యాధి నిర్మూలనే ధ్యేయంగా ప్రభుత్వం మరియు ఆరోగ్య శాఖ పనిచేస్తుందని వీటికి అనుగుణంగా ప్రజల్లో మరియు ముఖ్యంగా విద్యార్థుల్లో కుష్టు వ్యాధిపై అవగాహన కలిగి వ్యాధిని సంపూర్ణంగా నిర్మూలించడానికి అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం భారతదేశంలో ఎక్కడ లేని విధంగా సంజీవిని పథకాన్ని అమలు చేసి ఎలాంటి వ్యాధులు ఉన్న వాటిని గుర్తించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడడానికి ప్రత్యేక కార్యక్రమాన్ని రూపొందించింది అన్నారు.కుష్టు వ్యాధిగ్రస్తుల పట్ల మరియు వారి కుటుంబం పట్ల ఎలాంటి వివక్ష చూపకుండా వారిని మనతో సమానంగా గౌరవించాలని కుష్టు వ్యాధిగ్రస్తులు ఉన్న లేక అలాంటి లక్షణాలు ఉన్న వ్యక్తులు ఉంటే వెంటనే స్థానిక ఆరోగ్య సిబ్బందికి సమాచారం ఇచ్చి వారి జీవితాల నుండి కుష్టు వ్యాధిని దూరం చేయడానికి ప్రజలు తమ సహకారాన్ని అందించాలని వారు కోరారు.

ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జీ. రామకృష్ణప్ప ,మాజీ ఎంపీటీసీ అల్లి శ్రీను, కుప్పం నియోజకవర్గ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి అవినాష్ రెడ్డి ,ఎస్ఎంసి చైర్మన్ శ్రీరాములు,చంద్రశేఖర్ రెడ్డి, ప్రధానోపాధ్యాయుడు ధనుంజయులు, ఆరోగ్య సిబ్బంది మస్తాన్ భాష, శోభారాణి, ఉపాధ్యాయులు ఆశా వర్కర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వాకర్స్ ప్రగతికి కృషి - డాక్టర్ రవి రాజు

- 302 జిల్లా గవర్నర్ గా రామచంద్రారెడ్డి ప్రమాణం
- వాకర్స్ క్లబ్ సభ్యులకు ఘన సన్మానం



పుత్తూరు ఫిబ్రవరి 2 మనం న్యూస్ : అంతర్జాతీయ నడక సంఘాల సభ్యుల సంపూర్ణ ఆరోగ్య పరిరక్షణకు, సమగ్ర ప్రగతికి శక్తి వంచన లేకుండా కృషి చేయనున్నట్లు ఇంటర్నే షనల్ ప్రెసిడెంట్ డాక్టర్ రవి రాజు పేర్కొన్నారు. తమిళనాడు, కర్ణాటక, కేరళ, పాండిచ్చేరి రాయలసీమ ఏరియా 302 జిల్లా వాకర్స్ అసోసియేషన్ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం ఆదివారం నంద్యాలలో ఘనంగా జరిగింది. 302 జిల్లా గవర్నర్గా నియామకమైన రామచంద్రారెడ్డి ప్రమాణ స్వీకారోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి రాజు మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయిలో వాకర్స్ క్లబ్బుల ఏర్పాటుకు, వాటి ప్రగతికి, సభ్యులకు వివిధ రంగాలలో విస్తృతంగా సేవలు అందించేందుకు నిరంతరం అందుబాటులో ఉంటూ సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ప్రతి వాకర్స్ క్లబ్ తమ సమీప గ్రామాలను దత్తత తీసుకొని సేవలందించాలని పిలుపునిచ్చారు. సభ్యులందరికీ హెల్త్ కార్డులు అందించే కార్యక్రమం వేగవంతంగా చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. 302 జిల్లా పరిధిలో తన ఆధ్వర్యంలో నూతనంగా నియమింపబడిన డిప్యూటీ గవర్నర్లు డైరెక్టర్లు, పిఆర్వోలు కార్యవర్గ సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ ఇంటర్నే షనల్ సెక్రటరీ కోనేటి రవిరాజు, కోశాధికారి చల్ల ముని కృష యాదవ్, సభా వేదిక కన్వీనర్ డాక్టర్ మోహన్ రావు, ఏరియా 3 ఉపాధ్యక్షులు మురళీకృష్ణ, బులిటెన్ ఎడిటర్ శరత్ కుమార్ రాజు, కన్వెన్షన్ చైర్మన్ ఆర్కాట్ కృష్ణ ప్రసాద్, చీఫ్ కోఆర్డినేటర్స్ శివ ప్రసాద్ రెడ్డి, మనోహరన్, రీజనల్ కౌన్సిలర్ వినాయగం, ఉదయానందా హాస్పిటల్ అధినేత భార్గవరెడ్డి.

## నంది సర్కిల్ నందు వాహనదారులకు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించిన టూ టౌన్ ఎస్ఐ రామాంజనేయులు



శ్రీకాళహస్తి రూరల్, ఫిబ్రవరి 02,మనం న్యూస్:బసవయ్యపాలెం సమీపంలో గల నంది సర్కిల్ నందు పలు వాహనాలను ఆపి డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్లను టూ టౌన్ ఎస్సై వై రామాంజనేయులు ఆధ్వర్యంలో నిర్వహించారు. వాహనదారులకు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లు చేసి సూచనలు ఇవ్వడం జరిగినది. ఎస్సై రామాంజనేయులు వాహనదారులకు మద్యం సేవించి వాహనాలు నడిపినచో కఠిన చర్యలు తీసుకోబడతాయని మరియు చట్టరీత్యా నేరమని తెలియజేశారు. దీనివలన కుటుంబాలు రోడ్డున పడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై వీరాంజనేయులు హెడ్ కానిస్టేబుల్ బాలకృష్ణ, కానిస్టేబుల్స్ మణి, తిరుపాల్ రెడ్డి, పాల్గొన్నారు.

## విలువ ఆధారిత ఉత్పత్తులపై శిక్షణా కార్యక్రమం సద్వినియోగం చేసుకోండి.

- కేవీకే సమన్వయ కర్త మంజుల




కలికిరి జనవరి 2 మనం న్యూస్ :కలికిరి కృషీ విజ్ఞాన కేంద్రం లో పిబ్రవరి 3 వ తేదీ నుండి 5 వ తేదీ వరకు మూడు రోజుల పాటు రైతులు, మహిళలకు విలువ ఆధారిత ఉత్పత్తుల పై వృత్తి నైపుణ్య శిక్షణా కార్యక్రమం నిర్వహించను న్నట్లు కేవీకే సమన్వయ కర్త డాక్టర్ కే.మంజుల తెలిపారు. ఆసక్తి గల వారు 8008500320 ఫోన్ నంబర్ ను సంప్రదించి పేరు నమోదు చేసుకుని శిక్షణా కార్యక్రమం సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## నూకతోటి రాజేష్ ని కలిసిన బి. ఎన్. కండ్రిగ వైకాపా యువత.



సత్యవేడు, పిబ్రవరి 02,మనం న్యూస్. సత్యవేడు నియోజకవర్గం వైకాపా సమన్వయ కర్త నూకతోటి రాజేష్ ని సోమవారం బుచ్చినాయుడుకండ్రిగ మండల వైకాపా యువతమర్యాద పూర్వకంగా కలిశారు. యువ నాయకులు యూత్ లీడర్ కారణి వెంకటేష్, పిల్ల సిద్ధేశ్వర్ , కత్తి శివ, పిట్టువెంకటేష్,ఆధ్వర్యంలో,నెలవాయి, వెస్ట్ వరత్తూరు, కొత్తకండ్రిగ, కారణి కాంచన పుత్తూరు, కుక్కంబాకం, పూసలపల్లి, జంబుగోళం, కాటూరు, పదో మైలు ,చిన్నయ్య గుంట,వి ఎస్ పురం, అరిగిల కండ్రిగ,అలత్తూరు, పీవీ కండ్రిగ, పల్లమాల, పార్లపల్లి నుండి యువత పాల్గొని నూకతోటి రాజేష్ ని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా యువ నాయుకులు మండలం లోని పలు సమస్యలను రాజేష్ ద్రుష్టి కి తీసుకెళ్లగా రాజేష్ సానుకూలంగా స్పందించి మండలంలోని యువత పెద్ద ఎత్తున వైఎస్ఆర్సిపికి సపోర్ట్ చేయాలని జగనన్నకి అండగా ఉండి జగన్ 2029లో తిరిగి ముఖ్యమంత్రిగా చేసుకోవాలని దానికి ప్రతి ఒక్కరు కష్టపడి పనిచేయాలని కోరారు. కార్యక్రమం లో కుక్కంబాకం సర్పంచ్ డిల్లీ బాబు,సత్యవేడు స్టూడెంట్ విభాగం అధ్యక్షులు మునిరాజా,పరంధామయ్య, వెంకటేష్, సురేష్, చిరంజీవి, నరేష్, కే మధు,గోపి,క్రాంతి, టి నరేష్ సాయి , ప్రణయ్ హర్ష, హరికృష్ణ, రాజా,గోపి, జుమెలేష్, ముత్యాలయ్య ,మీర్జవల్లి, నాగరాజు సునీల్, నాగరాజు, భాను, శేఖర్, తరుణ, మధు, శ్రీను, సాయి, చెందు, హేమకుమార్, పేపూరి.శివ, జగన్, వెంకటేష్, మునిశేఖర్, వెంకటేష్ ,కిషోర్ , కార్తీక్, అరుణ్, భాస్కర్, బొర్రా, బన్ని, దేవ ,గణేష్, మహేష్ , రాజా, వెంకటేష్, పరంధామ, నాగేంద్ర, టోనీ, దినేష్, ఏడుకొండలు, వినోద్ , గోవింద్ , మోహన్ , సుధీర్ రెడ్డి , కార్తీక్ , మోహన్ , జగదీష్ , అంకయ్య రెడ్డిలు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి క్యాట్ 2 పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించిన ఏజిఎం సురేష్



పుత్తూరు, ఫిబ్రవరి 2, మనం న్యూస్ :జాతీయ స్థాయి క్యాట్ 2 పరీక్షల్లో పుత్తూరు పట్టణంలోని స్వామి వీధిలో వున్న శ్రీ చైతన్య పాఠశాలకు చెందిన 61 మంది విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచారు.వారిని పాఠశాల ఏజిఎం సురేష్ సోమవారం అభినందించారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ శరవణ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి విద్యాభ్యాసం చేస్తూ పోటీ పరీక్షలకు హాజరై ప్రతిభ కనబరిచి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని సూచించారు. ఈ క్యాట్ 2 పరీక్షలకు 63 మంది విద్యార్థులు హాజరుకాగా 61 మంది విద్యార్థులు ప్రతిభ కనబరిచి సత్తా చాటారన్నారు. అందులో 9 మంది బంగారు పతకాలతోపాటు నగదు బహుమతి, సర్టిఫికెట్లు పొందగా మరో 46 మంది మెడల్స్, సర్టిఫికెట్లు పొందారని, మరో 6 మంది విద్యార్థులు సర్టిఫికెట్లు పొందారన్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ కో ఆర్డినేటర్ బాలాజీ, జోనల్ డీన్ మోహన్, సి బ్యాచ్ ఇంచార్జి రూపావాణి,పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకం సక్రమ అమలుకు చర్యలు తీసుకోండి.



బుచ్చినాయుడు కండ్రిగ,పిబ్రవరి 02,మనం న్యూస్.ఉపాధి హామీ పథకం సక్రమంగా అమలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సిపిఎం నాయకులు సోమవారం వినతిపత్రం అందజేశారు. మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం పేరును వికసిత్భారత్ జిరాంజీ పేరుతో కొత్త చట్టాన్ని తీసుకురావడం సరికాదని సిపిఎం మండల కార్యదర్శి ఎన్. రమణయ్య పేర్కొన్నారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని మునుపటి లాగా యధాతథంగా కొనసాగించాలని డిమేండ్ చేశారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ పేరును తొలగించి వికసిత్ భారత్ పేరుతో ఉపాధి హామీ పథకాన్ని తీసుకురావడం సమంజసం కాదన్నారు. ఉపాధి కూలీలకు 200 రోజులు పని దినాలు పెంచాల్సింది పోయి అందుకు భిన్నంగా కేంద్ర ప్రభుత్వం నిర్ణయం సరి కాదన్నారు. కార్యక్రమం లోసుబ్బయ్య, తిరుపాలు, పండయ్య,శివయ్య, ధర్మయ్య, మాచాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## నన్నెవరూ వేధించడం లేదు..! మమ్మల్ని విడదీయాలని చూస్తున్నారు.

- వీడియో కాల్ విచారణలో మహిళా కమీషన్ కు సుష్మా వివరణ



చంద్రగిరి, ఫిబ్రవరి 2 మనం న్యూస్: నన్నెవరూ వేధించడం లేదని సుష్మా మహిళా కమీషన్ చైర్మన్ రాయపాటి శైలజకు వెళ్ళడించారు. తన కుమార్తె కనిపించడంలేదని గుంటూరుకు చెందిన జాన్సీ వాణి రాష్ట్ర మహిళా కమిషన్ కు ఫిర్యాదు' చేశారు. వివరాల్లోకెళితే... గుంటూరుకు చెందిన సుష్మా శ్రీనివాస మంగాపురంకు చెందిన మోహన్ ప్రేమించి పెళ్ళి చేసుకున్నారు. బుచ్చినాయుడువల్లి మోహన్ రెడ్డి కాలనీలో కాపురం పెట్టారు. ఆ సమయంలో కొంత ఘర్షణలు జరిగినప్పటికీ సర్దుకున్నాయి. అయితే గత డిశంబర్ లో సుష్మా తన తల్లికి ఫోన్ చేసి రెండేళ్ళుగా తన భర్త ఇంట్లో బంధించి వేదిస్తున్నట్లు చెప్పిందని అదే నెలలో జాన్సీ వాణి మహిళా కమీషన్ కు చేసిన ఫిర్యాదు మేరకు సోమవారం మహిళా కమీషన్ ఇక్కడికి విచ్చేసి విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఐ రవిప్రకాష్ రెడ్డి కమీషన్ ఎదుట సుష్మా వీడియో కాల్ చేసి విచారణ చేయడంతో తనను ఎవరూ వేధించడం లేదని, తన భర్త నుండి వేరు చేయాలని చూస్తున్నారంటూ వివరణ ఇవ్వడంతో మహిళా కమీషన్ మిన్నకుండిపోయారు. ఈ క్రమంలో జాన్సీ వాణి తన కుమార్తె తనతో వాట్సాప్ చాటింగ్ చేస్తూ డబ్బులు పంపాలని కోరిందని వివరించారు. ఆ మేరకు ఇప్పటి వరకు రూ.30 లక్షలు ఫోన్ పే ద్వారా పంపినట్లు తెలిపారు. కాగా వీడియో కాల్ విచారణలో భర్తను భయపడి విధంగా చెప్పివుండవచ్చుననీ, సుష్మా మోహన్ దంపతులు ఎక్కడ ఉన్నారో గుర్తించి ఆ మేరకు వారిని వ్యక్తిగతంగా విచారణ చేయగలిగితే వాస్తవాలు వెలుగులోకి రాగలవనే అభిప్రాయం సర్వత్రా వ్యక్త మవుతున్నది.



## మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ను యధావిధిగా కొనసాగించాలని

- వికసిద్భారత్ జి రామ్ జి చట్టాన్ని రద్దు చేయాలని ఎంపీడీవోకి వినతి పత్రం.. సిపిఐ బికేఎంయు ధర్నా

చంద్రగిరి, ఫిబ్రవరి 2 మనం న్యూస్ :చంద్రగిరి ఎంపీడీవో కార్యాలయం ఎదుట భారత కమ్యూనిస్టు పార్టీ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం చంద్రగిరి నియోజక వర్గ సమితి ఆధ్వర్యంలో ఉపాధి హామీ చట్టం కూలీలతో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే రాధాకృష్ణ, మండల కార్యదర్శి ఎన్ శ్రీరాములు మాట్లాడుతూ మోడి ప్రభుత్వం గ్రామీణ కూలీలను పొట్ట కొట్టే పథకాన్ని తీసుకురావడం సమంజసం కాదని మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ హామీ పథకాన్ని యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. గతంలో కమ్యూనిస్టుల పోరాట ఫలితంగా సాధించుకున్న చట్టాలను బిజెపి కక్షగట్టి రద్దు చేయడం సమంజసం కాదని నిన్నటి దినం పార్లమెంటులో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ గ్రామీణ రైతుల వ్యవసాయ కార్మికులను పొట్ట కొట్టే విధంగా బడ్జెట్ను ప్రవేశపెట్టడం పేదల కడుపు కొట్టి పెద్దలకు పంచిపెట్టడమేనని విమర్శించారు.ఈ కార్యక్రమంలో చంద్రగిరి ఏఐటీయూసీ ఇన్చార్జ్ కే వై రాజా,పద్మమ్మ.రవి, బాబు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవినాయక స్వామివారి దేవస్థానం ఆలయపుష్కరినందుభరతనాట్య కార్యక్రమం




పూతలపట్టు కాణిపాకం ఫిబ్రవరి 2 మనం న్యూస్:శ్రీ స్వయంభు వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం పుష్కరీవద్ద సోమవారం భరతనాట్య కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమం కళానివేదనలో భాగంగా విజయవాడకు చెందిన కళాక్షేత్ర డాన్స్ అకాడమీ వారి బృందంచే భరతనాట్యం, కూచిపూడి వైభవంగా నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమానికి విచ్చేసి ప్రశంసా పత్రాలను అందజేసిన ప్రోటోకాల్ ఏఈఓ ధనపాల్, తదితరులు ఉన్నారు.

## తెలుగుదేశం పాలనలో పారిశుద్ధ కార్మికులకు న్యాయం జరిగేనా


కార్వేటి నగరం. ఫిబ్రవరి 2. మనం న్యూస్: తెలుగుదేశం పాలనలో పారిశుద్ధ కార్మికులు సుమారు40 ఏళ్లు గడిచిన బానిస బతికేనా పర్మనెంట్ చేయాలని కలెక్టర్కు డిపిఓ కు పిర్యాదులు ఇచ్చిన ఫలితం శూన్యం అని పారిశుద్ధ కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు సీఎం చంద్రబాబు నాయుడు.ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్. మంత్రినారా లోకేష్ వెంటనే స్పందించి న్యాయం చేయాలని పారిశుద్ధ కార్మికులు జలదంకియా కూబ్. పనపాక మునెమ్మ. పల్లూరి యాకుబ్. ఆవేదన వ్యక్తం చేశారు.

## శ్రీకాళహస్తీశ్వరుని సేవలో హిమాచల్ ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి



శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 02,మనం న్యూస్: ప్రముఖ పుణ్య క్షేత్రమైన దక్షిణ కాశీగా విరాజిల్లుతున్న జై రామ్ ఠాకూర్,మాజీ ముఖ్యమంత్రి,హిమాచల్ ప్రదేశ్ వారు కుటుంబ సమేతంగా దర్శనానికి విచ్చేసి యున్నారు.ఆలయ అధికారులు వారిని సాదరంగా ఆహ్వానించి వారికి అంతరాలయ దర్శనము,వేద ఆశీర్వచనం ఏర్పాటు చేయడమైనది.సదరు కార్యక్రమంలో ఏపీఆర్వో రవి, ఆలయ ఇన్స్పెక్టర్ వెంకటస్వామి,పర్యవేక్షకులు నాగభూషణం,చందు ఆలయ అధికారులు పాల్గొన్నారు.

## శ్రీ మృత్యుంజయ స్వామికి ప్రత్యేక అభిషేకము



శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 02,మనం న్యూస్: ప్రముఖ పుణ్యక్షేత్ర మైన జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర దేవస్థానం ఆవరణంలో గల మృత్యుంజయ స్వామికి సోమవారాన్ని పురస్కరించుకుని ప్రత్యేక అభిషేకము,అలంకరణ జరిగింది. ఈ కార్యక్రమంలో స్వామివారికి వివిధ రకాల ద్రవ్యాలతో బిల్వపత్రలతో,చందన కుంకుమ, తైలలతో, అభిషేకించి వివిధ రకాల పుష్పాలతో, బిల్వపత్రాలతో అత్యంత సుందరంగా అలంకరించారు. స్వామివారు తేజోవంతుడై భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు SMK శ్రీనివాస్, అధికారులు పుర ప్రజలు భక్తులు పాల్గొన్నారు.

## టెంపుల్ టూరిజం అభివృద్ధికి ప్రత్యేక కృషి తుడా చైర్మన్




తిరుపతి ఫిబ్రవరి 2 మనం న్యూస్:★ భక్తులకు సకల సౌకర్యాలతో రూపొందించిన కారవాన్ వాహనాన్ని రాష్ట్ర పర్యాటకశాఖ ఆధ్వర్యంలో రాష్ట్రంలోనే తొలిసారిగా రూపొందించారు. కారవాన్ ను తుడా చైర్మన్ తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ తెదేపా తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డాలర్స్ దివాకర్ రెడ్డి సోమవారం తిరుపతి ఇందిరా మైదానంలో పరిశీలించి ప్రారంభించారు.కారవాన్ ను నెల్లూరువాసి అయిన వై.శ్రీనివాసరెడ్డి ఏర్పాటుకు ముందుకు రావడం పట్ల తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి అభినందించారు.రాష్ట్రవ్యాప్తంగా టూరిజంశాఖ ఆధ్వర్యంలో ప్రైవేటుభాగస్వామ్యంతో ఈ కారవాన్ లను ప్రారంభించి పుణ్యక్షేత్రాలను సందర్శించేందుకు భక్తులకు వెసులుబాటు కల్పించను న్నట్లు తెలిపారు. సీఎం చంద్రబాబునాయుడు టెంపుల్ టూరిజంను అభివృద్ధి చేయాలని, ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలను టూరిజం సర్క్యూట్ లుగా అభివృద్ధిచేసేందుకు చర్యలు చేపట్టారన్నారు.

# ప్రపంచ పటంలో కుప్పం నియోజకవర్గాన్ని పెట్టిన ఘనత సీఎం చంద్రబాబుది

▪ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ వైస్ చైర్మన్ మునిరత్నం, రెస్కో చైర్మన్ ప్రతాప్

కుప్పం ఫిబ్రవరి 2 మనం న్యూస్కుప్పం మున్సిపాలిటీకి సంబంధించి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ప్రపంచ పటంలో కుప్పం నియోజకవర్గంను పెట్టిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దేనని ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ అన్నారుకుప్పం నియోజకవర్గంలో ఎలక్ట్రిక్ ఆటోలలో చెత్త సేకరణ చేపడుతున్నారుప్రజల ఆరోగ్యం, ఆదాయాన్ని పెంచడానికి ఈ – సైకిళ్లను రూ. 24 వేలకు అందజేశారురూ.7 కోట్లతో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను ఏర్పాటు చేశారుకుప్పం ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని, సంజీవినిలో వివిధ రకాల పరీక్షలు చేశారు..తుమిసి గ్రామంలో ఏర్పాటు చేసిన సంజీవిని కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొని, వారిని అడిగి తెలుసుకున్నారురాష్ట్రంలో కూటమి ప్రభుత్వ హయంలో ప్రజలు సంతోషంగా ఉన్నారు..సీఎం చంద్రబాబు పై వైసీపీ నేత అంబటి రాంబాబు మాట్లాడిన మాటలను తీవ్రంగా ఖండిస్తున్నాం..అంబటి రాంబాబు కడుపుకు అన్నం తింటాడాఅంబోతులాగా మాట్లాడితే తెలుగుదేశం కార్యకర్తలు ఊరుకోరుమా నాయకుడు పై ఇష్టానుసారం మాట్లాడితే ఊరుకునేది లేదువైఎస్ భారతి పై టీడీపీ కార్యకర్త మాట్లాడితే చట్టప్రకారం చర్యలు తీసుకున్నారుమరోసారి చంద్రబాబు పై నోటికొచ్చినట్లు అనవసరంగా మాట్లాడితే ఊరుకోముఅంబటి రాంబాబు పై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాంరాబోయే ఎన్నికల్లో 11 సీట్లు కూడా రాదుగత ఎన్నికల్లో వైసీపీకి 11 సీట్లు ఇచ్చినా జగన్ కు బుద్ధి రాలేదుకుప్పంలో 7 రోజులపాటు చేయాల్సిన కార్యక్రమాలను 3 రోజుల్లో సీఎం చంద్రబాబు చేశారుకుప్పం నియోజకవర్గానికి 30 పరిశ్రమలు రానుందిపరిశ్రమలకు కావాల్సిన విద్యుత్ ను ఏర్పాటు చేయాలని సీఎం చంద్రబాబు సూచించారు..గత వైసీపీ హయాంలో ఎటువంటి సబ్ స్టేషన్ లను నిర్మించలేదు.కూటమి ప్రభుత్వ హయాంలో 10 సబ్ స్టేషన్లను నిర్మించాం..



బూతుల రాజకీయాలకు తెరదించాలి:

అంబటి రాంబాబుపై

ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పీఎస్ మునిరత్నం

రాష్ట్రంలో వైసీపీ నేతల భాషా సంస్కృతి రోజురోజుకూ దిగజారిపోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. మాజీ మంత్రి అంబటి రాంబాబు నోరు తెరిస్తే బూతులు తప్ప మరేమీ రావడం లేదని, ఇలాంటి వ్యక్తులు రాజకీయాల్లో ఉండటం రాష్ట్రానికే అవమానమని ఆయన ధ్వజమెత్తారు వైసీపీ అరాచక రాజకీయాలపై కడిగిపారేశారు.కుటుంబాలను రోడ్డుపైకి లాగడం వైసీపీ నైజం

గతంలో అసెంబ్లీ సాక్షిగా చంద్రబాబు నాయుడు గారి కుటుంబ సభ్యులను, ఆడబిడ్డలను కించపరిచిన చరిత్ర వైసీపీదని గుర్తు చేశారు. ఆనాడు గౌరవ సభను కౌరవ సభగా మార్చినందుకే, చంద్రబాబు ముఖ్యమంత్రిగా గెలిచిన తర్వాతే సభలో అడుగుపెడతానని ప్రతిజ్ఞ చేసి, నేడు ప్రజల ఆశీస్సులతో 5ఘనవిజయం సాధించారని పేర్కొన్నారు. ఆడవాళ్లపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే తాట తీస్తామని నారా లోకేష్ హెచ్చరించినప్పటికీ, అంబటి రాంబాబు వంటి వ్యక్తుల్లో మార్పురాకపోవడంవిచారకరమన్నారు.చంద్రబాబు నాయుడు కేవలం ఆంధ్రప్రదేశ్ కే కాదు, దేశానికే గర్వకారణమని కొనియాడారు. "ఐటీ ఇండియన్ ఆఫ్ ది మిలీనియం", "బిజినెస్ పర్సన్ ఆఫ్ ది ఇయర్" వంటి అంతర్జాతీయ పురస్కారాలు పొందిన వ్యక్తిపై, గూగుల్ డేటా సెంటర్ వంటి సంస్థలను రాష్ట్రానికి తెచ్చిన నాయకుడిపై అంబటి వంటి వారు విమర్శలు చేయడం "సూర్యుడిపై ఉమ్మి వేయడమే" అని మండిపడ్డారు. జగన్ మోహన్ రెడ్డి మూడు రాజధానుల పేరుతో రాష్ట్ర ప్రజలను, ముఖ్యంగా ఉత్తరాంధ్ర వాసులను దారుణంగా మోసం చేశారని విమర్శించారు.ప్రస్తుత కూటమి ప్రభుత్వం పింఛన్ల పంపిణీ ద్వారా పేదల ముఖాల్లో చిరునవ్వులు పూయిస్తుంటే, పరిశ్రమల స్థాపన ద్వారా యువతకు ఉపాధి కల్పిస్తుంటే వైసీపీనేతలుతట్టుకోలేకపోతున్నారని అన్నారు. పోలవరం ప్రాజెక్టుపై అవగాహన లేని అంబటి రాంబాబు, గతంలో నీటి విడుదలపై బాధ్యతారాహిత్యంగా మాట్లాడి నవ్వులపాలయ్యారని గుర్తు చేశారు. సోషల్ మీడియాలో వైసీపీ అఫీషియల్ పేజీల ద్వారా ఇలాంటి అసభ్యకర పోస్టులను ప్రోత్సహించడం వారి దిగజారుడుతనానికి పరాకాష్ట అని విమర్శించారు.రాజకీయ బహిష్కరణే సరైన శిక్ష

చివరగా, అంబటి రాంబాబు వంటి థర్డ్ రేట్ వ్యక్తులను రాజకీయాల నుండి బహిష్కరించాలని పిలుపునిచ్చారు. కుల, మత, వర్గాలకు అతీతంగా ప్రజలందరూ ఏకమై ఇలాంటి బూతుల సంస్కృతికి చరమగీతం పాడాలన్నారు. రాజకీయాల్లో నాయకత్వ విలువలు, సంప్రదాయాలు తెలిసిన వారు ఉండాలని, చంద్రబాబు, లోకేష్, పవన్ కళ్యాణ్, నరేంద్ర మోదీ వంటి దార్శనికత కలిగిన నాయకుల వల్లే రాష్ట్ర భవిష్యత్తు మారుతుందని ఆయన స్పష్టం చేశారు.చంద్రబాబు ఎప్పటికీ మచ్చలేని చంద్రుడే

సూర్యచంద్రులు గతి తప్పరన్నది ఎంత నిజమో.. చంద్రబాబు తప్పు చేయరన్నది అంతే నిజం

అధికార పొగరుతో నాడు జగన్ టీడీపీపై మోపిన నేరాభియోగాలు.. తప్పుడుకేసులు నేడు విచారణ సంస్థల సమగ్ర దర్యాప్తుతో పటాపంచలు అవుతున్నాయి

# వాట్సాప్ ద్వారా ప్రజలకు అందించే సేవలపై ప్రజలలో అవగాహన పెంచాలి.

▪ ప్రభుత్వం అమలు చేసే అభివృద్ధి పథకాలు, పనులను త్వరితగతిన, నాణ్యతతో అమలు చేయాలి...

▪ .జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్



రాయచోటి, ఫిబ్రవరి 02, మనం న్యూస్: వాట్సాప్ ద్వారా ప్రజలకు అందించే సేవలపై ప్రజలను అవగాహన పెంచాలని, ప్రభుత్వం అమలు చేసే అభివృద్ధి పథకాలు, పనులను త్వరితగతిన, నాణ్యతతో అమలు చేయాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పేర్కొన్నారు.సోమవారం సాయంత్రం రాయచోటి కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు మదనపల్లి సబ్ కలెక్టర్, రాయచోటి పీలేరు ఆర్డీఓ, తహశీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీఓలు, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులతో పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ వివిధ ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ ప్రజల నుండి వివిధ రకాల సేవలపై తీసుకున్న అభిప్రాయాలు స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర, స్వామిత్వ, రీ సర్వే స్వర్ణాంధ్ర కేపిఐలు తదితరు అంశాలపై జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ తో కలిసి జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ త్వరితగతిన పూర్తిచేయాలని రెవెన్యూ సిబ్బందిని ఆదేశించారు. జిల్లాలో అమలు చేస్తున్న ఎం ఎస్ ఎం ఈ పార్కులు, పర్యాటక సంబంధిత ప్రధాన ప్రాజెక్టులు మరియు మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు సంబంధించి పెండింగ్లో ఉన్న భూసేకరణను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. జాతీయ రహదారులు మరియు హెచ్ ఎన్ ఎస్ ఎస్ ప్రాజెక్టుకు సంబంధించిన భూసేకరణలో పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. పి జి ఆర్ ఎస్ ద్వారా అందే ఫిర్యాదులపై త్వరితగతిన చర్యలు చేపట్టి నాణ్యతతో పరిష్కరించాలని ఆదేశించారు. హౌసింగ్ శాఖపై సమీక్షిస్తూ ఎన్టీఆర్ హౌసింగ్– ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకం కింద నిర్మిస్తున్న ఇళ్లను త్వరిత గతిన పూర్తి చేయాలని హౌసింగ్ శాఖ అధికారులను మరియు సిబ్బందిని ఆదేశించారు. వాట్సాప్ ద్వారా ప్రజలకు అందించే సేవలపై ప్రజల్లో అవగాహన పెంచాలని ఆదేశించారు. ప్రజల నుంచి వివిధ అంశాలపై తీసుకున్న అభిప్రాయాలను సమీక్షించుకొని ప్రజలకు అందించే సేవల నాణ్యతను పెంచాలని ఆదేశించారు. రీ సర్వే ఫేస్ –2, ఫేస్ –3 పనులలో జాయింట్ ఎల్ పి ఎం సమస్యలు తలెత్తకుండా నాణ్యతతో పూర్తి చేయాలని అన్నారు. స్వామిత్వ పనులలో పురోగతి సాధించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ మధుసూదన్ రావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో అఖిలభారత కోర్కెల

▪ సీఆర్ ఎస్ లో సమిష్టిగా కదిలిన కామ్రేడ్స్ – వేతనాలు, కార్మిక హక్కులపై గట్టి డిమాండ్లు.



రేణిగుంట ఫిబ్రవరి 2,2026 మనం ప్రతినిధి :త్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి సిహెచ్. శంకరరావు, అధ్యక్షులు కె. శ్రీనివాస్, డివిజనల్ సెక్రటరీ బుచ్చిరెడ్డి పిలుపుమేరకు, స్థానిక బ్రాంచ్ చైర్మన్ కే. సదాశివరెడ్డి, సెక్రటరీ కాళహస్తి బాబు ఆధ్వర్యంలో సోమవారం ఉదయం తిరుపతిలోని క్యారేజ్ రిపేర్ షాప్ మెయిన్ గేట్ ఎదుట అఖిలభారత కోర్కెల దినాన్ని భారీ ఎత్తున నిర్వహించారు.ఈ సందర్భంగా సెక్రటరీ కాళహస్తి బాబు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైల్వే కార్మికులపై చూపుతున్న నిర్లక్ష్య వైఖరికి ఇక చరమగీతం పాడాల్సిన సమయం వచ్చిందని స్పష్టం చేశారు.8వ వేతన సంఘం కమిషన్ తన సిఫార్సులను వెంటనే కేంద్ర ప్రభుత్వానికి సమర్పించి, వాటిని 01.01.2026 నుండి ఉద్యోగులు, పింఛనుదారులందరికీ అమలు చేయాలని డిమాండ్ చేశారు.అలాగే కార్మిక భవిష్యత్తును దెబ్బతీస్తున్న నూతన పెన్షన్ విధానం (NPS), యూనిఫైడ్ పెన్షన్ స్కీమ్ (UPS)లను తక్షణమే నిలిపివేసి, పాత పెన్షన్ విధానం (OPS)ను అమలు చేయాలని గట్టిగా హెచ్చరించారు.అన్ని డిపార్ట్మెంట్లలో టెక్నీషియన్ గ్రేడ్–1, గ్రేడ్–2 పోస్టులను విలీనం చేయాలనీ,సీలింగ్ పరిమితి లేకుండా మూల వేతనం ఆధారంగా ఉత్పాదకతతో ముడిపడిన బోనస్ చెల్లించాలనీ,అన్ని కేటగిరీల క్యాడర్ రీ స్ట్రక్చరింగ్ (సి.ఆర్.సి) కు వెంటనే తుది రూపం ఇవ్వాలనీ, ప్రస్తుతం ఉన్న హౌస్ రెంట్ అల్లవెన్స్ ను 10 శాతం నుండి 20 శాతానికి పెంచాలని, రైల్వే లో ఔట్ సోర్సింగ్, కాంట్రాక్టు విధానాలకు స్వస్తి పలకాలని,రైల్వే సిబ్బంది తల్లిదండ్రులకు ప్రివిలేజ్ పాస్ సౌకర్యం కల్పించాలనీ,రైల్వేల్లో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలనే డిమాండ్ల తో సహా మొత్తంగా 15 డిమాండ్ల తో కూడిన జాబితాను కేంద్రానికి బహిరంగంగా వినిపించారు.వర్క్ షాప్ లోని కార్మికులకు ఏ పరిస్థితుల్లోనైనా మజ్దూర్ యూనియన్ జండా అండగా ఉంటుందని స్పష్టమైన భరోసా ఇచ్చారు.భారీ సంఖ్యలో పాల్గొన్న కార్మికుల ఘూటైన నినాదాలతో మెయిన్ గేట్ ప్రాంగణం మార్మోగిపోయింది.డిమాండ్లను పక్కన పెట్టితే... పోరాటాలు మరింత ఉధృతమవుతాయన్న స్పష్టమైన వైఖరితో ఈ కార్యక్రమం కొనసాగింది. ఈ కార్యక్రమంలో ఆఫీస్ బేరర్స్ ట్రెజరర్ ముని కుమార్, చంద్ర నాయక్, ముని రాదాయ్య, హెన్రీ పాల్, దిలీప్, గాండీవం, బాబు. మహిళా కార్యకర్తలు బి.ఈ.సి మెంబర్స్ నరేంద్ర, రాజేష్, తులసి రామ్ రెడ్డి,జావిద్, నరసింహులు, రాధాకృష్ణ, గురవయ్య, సుధాకరయ్య, మాల్యాద్రి, బాషా, రమణారెడ్డి,ఇంతియాజ్ అహ్మద్, చిట్టిబాబు, శివరామిరెడ్డి,జాకబ్ శామ్యూల్, అరుల్ కుమార్, ప్రతాప్ రెడ్డి, తేజ, హేమంత్, రవీంద్ర, ఉమేష్, మునిరత్నం, సురేష్,నాయుడు, చెంచయ్య, రాంబాబు, దిలీప్, నాగేశ్వరరావు, మస్తాన్ రావు, రవి నాయక్, శ్రీనివాస రావు.తదితరులు కార్మికులు పాల్గొన్నారు

# విద్యాంజలి లో ప్రతి పాఠశాల నమోదు తప్పనిసరి

▪ సమగ్ర శిక్షా APC డాక్టర్ నున్నే అనురాధ




మదనపల్లె, ఫిబ్రవరి 2,మనం న్యూస్.ప్రభుత్వ పాఠశాలల్లో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వ మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ ప్రవేశపెట్టిన విద్యాంజలి కార్యక్రమంలో ప్రతి పాఠశాల తప్పనిసరిగా నమోదు కావాలి అని సమగ్ర శిక్షా జిల్లా అదనపు ప్రాజెక్టు కోఆర్డినేటర్ డాక్టర్ నున్నే అనురాధ తెలిపారు.సోమవారం స్థానిక శ్రీ వేద పాఠశాలలో విద్యాంజలి పై జిల్లా స్థాయి అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి జిల్లాలోని 30 మండలాల మండల విద్యాశాఖాధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, రిసోర్స్ పర్సన్లు మరియు పాఠశాల నిర్వహణ కమిటీ చైర్మన్లు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో APC మాట్లాడుతూ, పాఠశాలలకు అవసరమైన వందకు పైగా సేవలను విద్యాంజలి వెబ్ సైట్ లో ప్రధానోపాధ్యాయులు నమోదు చేయడం ద్వారా దేశంలోని ప్రముఖ కంపెనీలు, స్వచ్ఛంద సంస్థలు, వ్యక్తులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి పాఠశాల అవసరాలను తీర్చే అవకాశం ఉందన్నారు. అందువల్ల ప్రతి ప్రభుత్వ పాఠశాల విద్యాంజలి పోర్టల్ లో క్రమం తప్పకుండా తమ అవసరాలను నమోదు చేయడం అలవాటుగా మార్చుకోవాలని సూచించారు.స్వచ్ఛంద సంస్థలు పాఠశాల అభివృద్ధిలో భాగస్వాములవ్వాలని, విద్యాంజలి ద్వారా ప్రభుత్వ పాఠశాలలకు సేవలు అందించడం వల్ల కేంద్ర మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ నుండి వారికి మంచి గుర్తింపు లభిస్తుందని తెలిపారు.అలాగే ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతలు ముందుకు వచ్చి తమ సేవలను విద్యాంజలి ద్వారా నమోదు చేయాలని పిలుపునిచ్చారు. విద్యాంజలి పూర్తిగా స్వచ్ఛందంగా పాఠశాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమమని, ఈ కార్యక్రమం ద్వారా ఉద్యోగాలు కల్పిస్తామని కొంతమంది నిరుద్యోగులను మోసగించడం జరుగుతోందని తెలిపారు. ఈ విషయంలో నిరుద్యోగులు మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మదనపల్లె ఉప విద్యాశాఖాధికారి లోకేశ్వర రెడ్డి, విద్యాంజలి జిల్లా నోడల్ ఆఫీసర్ మరియు సమగ్ర శిక్షా CMO జి. కరుణాకర్, శ్రీ వేద పాఠశాల చైర్మన్ లక్ష్మీ నారాయణ రెడ్డి, పోర్డు స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి లలితమ్మ, మదనపల్లె మండల విద్యాశాఖాధికారులు ప్రభాకర్ రెడ్డి, రాజగోపాల్, రిసోర్స్ పర్సన్లు గౌస్పీర్, రెడ్డమ్మ, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యంగా ఉండాలంటే పరిశుభ్రతను పాటించండి

▪ పంచాయతీ కార్యదర్శి బేబీ!





పూతలపట్టు ఫిబ్రవరి 2 మనం న్యూస్:ఆరోగ్యంగా జీవించాలంటే పరిశుభ్రతను పాటించవలసిన బాధ్యత మనందరిపై ఉందని తిమ్మిరెడ్డిపల్లి పంచాయతీ కార్యదర్శి బేబీ ప్రజలకు సోమవారం సూచించారుపూతలపట్టు మండలం తిమ్మిరెడ్డి పల్లె పంచాయతీ కార్యదర్శి బేబీ ఆధ్వర్యంలో సోమవారం బిన్ బ్యాన్ ప్రజలకు అవగాహన కార్యక్రమం కల్పించారు ఇందులో భాగంగా ప్రతి ఒక్కకుటుంబమునకుబ్యాగులు అందజేస్తూ బిన్ బ్యాగ్ విధానంపై అవగాహన కల్పిస్తూపాంప్లెట్లుపంచిపెట్టారు ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి బేబీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చెత్తను సేకరించిన వెంటనే పంచాయతీ ద్వారా వచ్చే వాహనాలలో చెత్తను వేయాలని ఆమె ప్రజలకు సూచించారు మంచి పరిసరాలు ఎంత శుభ్రంగా ఉంచుకుంటామో అంత ఆరోగ్యంగా ఉంటామని అనుకోరాదు ప్రతి ఒక్కరూ ఇందులో భాగస్వామ్ కావాలని తెలియజేశారుఇందులో భాగంగా చెత్త సేకరణ గురించి వచ్చే ఐ వి ఆర్ ఎస్ కాల్స్ గురించి ప్రతి ఒక్క కుటుంబమునకు అవగాహన కల్పించారుఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బేబీ పాల్గొన్నారు

## గంజాయి విక్రయిస్తున్న ఒడిస్సా వ్యక్తి అరెస్ట్



కురబలకోట, ఫిబ్రవరి 2,మనం న్యూస్: అన్నమయ్య జిల్లా పోలీసులు సోమవారం కురబలకోట మండలంలో గంజాయి విక్రయిస్తున్న ఒడిస్సా వ్యక్తిని అరెస్టు చేశారు. నిందితుడి అరెస్టుకు సంబంధించి సీఐ రవి నాయక్ ఎస్ఐ మధురామ చంద్రుడు తెలిపిన వివరాలు.. ఒడిస్సా రాష్ట్రం, ఖరియార్ సికౌన్ కు చెందిన కృష్ణ మెహర్ (45) కురబలకోట రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జి వద్ద మదనపల్లికి చెందిన ఆవేష్, మతీన్ లకు గంజాయి విక్రయించేవాడని గుర్తించామన్నారు. అనంతరం సిబ్బందితో వెళ్లి నిందితున్ని పట్టుకొని, ఎన్ డి పి ఎస్ ఈ యాక్ట్ పైన కేసు నమోదు చేసి, తహసిల్దార్ ధనంజయులు సమక్షంలో నిందితున్ని అరెస్టు చేశామని సీఐ, ఎస్ఐ లు తెలిపారు. ఈ దాడుల్లో సిబ్బంది హరి తదితరులు పాల్గొన్నారు

## మినీ స్టేడియం నిర్మాణ కోసం మొదలైన కసరత్తు



మదనపల్లి,ఫిబ్రవరి 2,మనం న్యూస్:అన్నమయ్య జిల్లా కేంద్రంగా మదనపల్లి ను ప్రకటించిన నేపథ్యంలో జిల్లా కేంద్రంలో మినీ స్టేడియం నిర్మాణం కోసం కలెక్టర్ నిశాంత్ కుమార్ మినీ స్టేడియం నిర్మాణం చేపట్టాలని అధికారులకు సూచించారు... దీనిపై స్పందించిన జిల్లా స్పోర్ట్స్ డెవలప్మెంట్ ఆఫీసర్ చంద్రశేఖర్ మినీ స్టేడియం నిర్మాణం కోసం ప్రణాళికలు సిద్ధం చేసే పనిలో ఉన్నట్లు తెలిపారు.. నేడు మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ భాషను మర్యాద పూర్వకంగా కలుసుకొని మినీ స్టేడియం నిర్మాణ పనుల గురించి చర్చించారు.. దీనిపై ఎమ్మెల్యే షాజహాన్ బాషా మాట్లాడుతూ మదనపల్లిలో కలెక్టర్ నిశాంత్ కుమార్ మినీ స్టేడియం నిర్మాణ పనులకు సుముకుత వ్యక్తం చేయడం అందరికీ తెలిసిన విషయమేనని, స్టేడియం నిర్మాణ పనులు ఎలా ఉండాలని దానిపై ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు, ఇదే విషయమే మదనపల్లి మున్సిపల్ కమిషనర్ కు స్థలం పరిశీలన మరియు ఇతర విషయాల గురించి జిల్లా స్పోర్ట్స్ డెవలప్మెంట్ ఆఫీసర్ తో చర్చించాలని తెలిపారు...

## పారిశుద్యానికి గజరాతిదిన్నె గ్రామం పలువురికి ఆదర్శం

▪ ఉస్తికాయల పెంటలో బేషుగ్గా ఏపీఆర్ఆర్ఎం, ధరణి సేవలు



చిన్నగొట్టిగల్లు ఫిబ్రవరి 2 మనం న్యూస్:ఎర్రావారి పాలెం మండలం, ఉస్తికాయలపెంట పంచాయతీ, గజరాతి దిన్నె గ్రామం అదొక మారుమూల ప్రాంతం... ఆ గ్రామంలో ఉన్న తాగునీటి బోరు..., మరమ్మతులతో పైపు లైన్లు లీకేజిలు...వెరసి వృధాగా పోతున్న తాగు నీరు...దారి మళ్ళించడానికి కాలువ లేవేమో గాని... బోరు చుట్టూ చేరిన నీరు కాస్త మురికి నీరుగా మారింది.మురికి నీటిని శుభ్రం చేయాల్సిన పారిశుధ్య కార్మికులు చేయాల్సిన పనులకు మాత్రం తిలోదకాలు ఇచ్చి కాస్త కునుకు పాటుకు గుర్రైయ్యారేమో గాని,మురికి నీరు మాత్రం దుర్గంధాన్ని వెదజల్లింది.ఆ మురికి నీటిలో దోమలు తమ సామ్రాజ్యాన్ని విస్తరింపజేశాయి.తమ పిల్లా జల్లాలతో కలిసి గ్రామస్థుల పై ఏకంగా దండేత్తాయి.ఇక చేసేదేమి లేకపోవడంతో ఎట్టకేలకు గ్రామస్తులే చైతన్య వంతులుగా మారారు. ఏపి ఆర్ఆర్ఎం ధరణి యువ బృందం ఆధ్వర్యంలోమురికి నీటిని శుభ్రం చేసి మట్టితో మురికి నీటి నిలువలు లేకుండా చేసారు.పరిసరాల ను పరిశుభ్రం చేసి పారిశుధ్య పనులు చేపట్టిన గదిరేశి దిన్నె గ్రామ ప్రజలు పలువురికి ఆదర్శంగా నిలిచారు.

## తొండవాడ అగస్త్యేశ్వర దేవాలయం చైర్మన్ కు ఘణ సన్మానం



చంద్రగిరి ఫిబ్రవరి 2 మనం న్యూస్:చంద్రగిరి మండలం తొండవాడ అగస్త్యేశ్వరదేవాలయం చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన మొగిలి రెడ్డిగారి ఇందుమౌళిరెడ్డి ని తొండవాడ గ్రామ సర్పంచ్ మల్లం దీపికా రెడ్డి, నరసింగాపురం సింగల్ విండో మాజీ అధ్యక్షులు మల్లం.చంద్రమౌళిరెడ్డి సోమవారం ఘణంగా దుశాలువాతో సన్మానించారు.అనంతరం ఆలయ అభివృద్ధి పై గ్రామ పెద్దలతో చైర్మన్ సుదీర్ఘంగా చర్చించి మంచి నిర్ణయాలు తీసుకొని ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామని తెలియజేశారు.ఇందుమౌళి రెడ్డి కి అందరూ కూడా శుభాకాంక్షలు తెలియజేశారు.ఈకార్యక్రమంలో తొండవాడ గ్రామ కమిటీ వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు కరకంబాడిసురేష్ యాదవ్, రాజేంద్రయ్య, సిఎస్ దినకర్ రెడ్డి, బొందు.నిఖిలేష్ రెడ్డి, పాలపాటి ఢిల్లీరెడ్డి నాగవినయ్ ,తొండవాడ మాజీ విద్యా కమిటీ చైర్మన్ కుమార్ ఆచారి పాల్గొన్నారు.ఇందుమౌళి రెడ్డి అందరూ కూడా శుభాకాంక్షలు తెలియజేశారు